


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 247 | శుక్రవారం 05 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




## ఫేక్‌లపై ఉక్కుపాదం

తప్పుడు ప్రచారాలపై ఉదాసీనత వద్దు..

సోషల్ మీడియా కట్టడికి చట్టం

విధివిధానాల కోసం ఉపసంఘం..

తప్పుడు విమర్శలు చేస్తే కఠినచర్యలు

కూటమి నేతలను ఎవరు విమర్శించినా

కలిసికట్టుగా స్పందించండి

క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

2లో

## ఏపీలో గిరిజనులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు

గిరిజనులకు 5 కిలోల బదులు 14.2 కిలోల గ్యాస్ కనెక్షన్లు

దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం

రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయానికి ఆమోదం

సీఎం చంద్రబాబు హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 23,912 కుటుంబాలకు లబ్ధి

ప్రభుత్వంపై రూ.5.54 కోట్ల అదనపు ఆర్థిక భారం

2లో





# ఢిల్లీలో మంత్రి లోకేశ్..

## నేడు ప్రధాని మోదీతో భేటీ

మంత్రి నారా లోకేశ్ గురువారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారు.

ఈ ఏడాది 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ప్రధాన కార్యక్రమం విశాఖపట్నంలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమ నిర్వహణ ప్రణాళికతోపాటు, యోగాకు అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యం కల్పించడంపై సిద్ధం చేసిన నివేదిక (టేబుల్ బుక్)ను ప్రధానికి లోకేశ్ అందిస్తారు. కాగా, పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు తదితరాలపై జీఎస్టీ తగ్గింపును స్వాగతిస్తున్నానని లోకేశ్ తెలిపారు.

## డ్రగ్స్ మాఫియాపై ఏపీ సర్కార్ యుద్ధం..

హోంమంత్రి అనిత అధ్యక్షతన ఉపసంఘం భేటీ

హాజరైన నారా లోకేశ్, కొల్లు రవీంద్ర తదితర మంత్రులు 2లో

డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఈగల్ బృందం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు హాజరు



కవితపై తెలంగాణ జాగృతి నేత రాజారాం యాదవ్ తీవ్ర ఆగ్రహం 2లో



# ఎరువుల దుకాణంపై రాళ్ల దాడి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం యూరియా బస్తాల కోసం రైతులు కన్నెర్ర చేశారు. ఎరువుల దుకాణం వద్ద బస్తాలు పంపిణీ చేస్తుండగా.. రైతులు ఎగబడగా యాజమాని షాపు మూసివేసి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన రైతులు మూసివున్న దుకాణంపై ఇటుకలు, రాళ్లతో దాడి చేశారు. స్థానిక సూర్య థియేటర్ సమీపంలోని మన గ్రోమోర్ సెంటర్‌లో బుధవారం 330 (12 టన్నుల) యూరియా బస్తాలు వచ్చాయి. అయితే దుకాణం యాజమాని కొన్ని బస్తాలే ఇచ్చి రేపు మళ్లీ ఇస్తామని చెప్పి షాపు బంద్ చేసి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం కూడా దుకాణం మూసివేసి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన రైతులు దుకాణంపై ఇటుకలు, రాళ్లతో షాపుపై దాడి చేశారు. దుకాణం ముందు కర్రలు వేసి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు మన గ్రోమోర్ గోదాం తాళాలు పగులగొట్టి యూరియా బస్తాలను తీసుకువెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.

-మిగతా 2లో

మానుకోటలో రైతుల తిరుగుబాటు

దుకాణం ముందు నిప్పు

యూరియా కోసం అన్నదాతల ఆందోళన

హుస్నాబాద్‌లో పొన్నం ఆఫీసు వద్ద ధర్నా

పలు జిల్లాల్లో రాస్తారోకోలు

## మోహిత్‌పై ప్రశ్నల వర్షం



కేవీఎస్ ఇన్‌ఫ్రాపై లోతుగా ఆరా

ఇతర కంపెనీల లావాదేవీలపైనా... హార్డ్ డిస్కులు, రికార్డులు స్వాధీనం

2లో

## బాబు రాజకీయ అరాచకవాది



సజ్జల భార్గవరెడ్డి అమాయకుడు

సిట్...పత్రికల బ్యూరోగా పనిచేస్తోంది

లిక్కర్ స్కామ్ జరగనే జరగలేదు

కేసులు పెట్టే అధికారులు, నేతలకుమూడేళ్ల తర్వాత మ్యూజిక్ మొదలవుతుంది

వైసీపీ నేత సజ్జల హెచ్చరికలు

2లో

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఏపీ కేబినెట్..



సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం

ఎన్ని అడ్డంకులు ఎదురైనా డీఎస్సీని విజయవంతం చేశారంటూ లోకేశ్ పై ప్రశంసలు

72 కేసులు వేసినా లోకేశ్ దీటుగా ఎదుర్కొన్నారంటూ కితాబు

2లో

# ఫేక్‌లపై ఉక్కుపాదం

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు.. పోస్టుల నివారణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. చట్టం విధివిధానాల రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తూ క్యాబినెట్ భేటీలో నిర?యం తీసుకున్నారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత ఉపసంఘంలో సభ్యులుగా ఉంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వంపైన, కూటమి నేతలపైన సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కొత్త చట్టం రూపకల్పనపై ఉపసంఘం ద ృష్టి సారిస్తుందని సీఎం పేర్కొన్నారు. భావప్రకటన స్వేఛ ేఉండొచ్చు కానీ అది శ్రుతి మించకూడదన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరిచేవారికి ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం తీసుకురావాలని పలువురు మంత్రులు సూచించారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సామాజికమాధ్యమాల కట్టడికి న్యూజిలాండ్‌లో బలమైన చట్టాలు ఉన్నాయని, సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు కూడా ఇచ్చిందని, వీటన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మనోహర్ సూచించారు. తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి దెబ్బ: కుప్పానికి క ృష్ణా? జలాలు అందిస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు నీళ్లే రావడం లేదంటూ ఫేక్ పోస్టులతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, యూరియాపైనా అలాంటి తప్పుడు ప్రచారాలే చేసి, రైతులను తప్పుదారి పట్టిస్తూ వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టలేక పోయారని సీఎం అభిప్రాయపడ్డారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి డ్యామేజి జరగకముందే మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాల్సిన అవసరం ఉందని, వారే చొరవ తీసుకుని ఎక్కడైనా సమస్య ఉంటే పరిష్కరించాలని సూచించారు. సుగాలిప్రీతి తల్లి ఆరోపణలపై సీఎం స్పందిస్తూ... సుగాలి ప్రీతి కుటుంబం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ.. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా నిలిచినందుకు చివరికి రాజకీయంగా తననే లక్ష్యంగా చేసుకుంటున్నారని, స్వార్థరాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ ఈ రోజే లేఖ పంపాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. డీఆర్సీ సమావేశాల నిర్వహణపై ఇన్‌చార్జి మంత్రులకు, కలెక్టర్లకు మధ్య సమన్వయం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రం లో ఎక్కడైనా పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకొస్తే, వారిని ప్రోత్సహించాలని, భూసమీకరణ కింద భూములు తీసుకుని, రైతులను పరిశ్రమల్లో భాగస్వాములను చేసే విషయాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఇకపై అనధికార కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి శాటిలైట్ ఇమేజ్‌లను తీసుకుని ఎక్కడ అనధికార కట్టడాలు ఉన్నాయో గుర్తించి వెంటనే తొలగించాలని.. అక్రమనిర్మాణాల క్రమబద్ధీకరణపై చర్చ సందర్భంగా సీఎం కోరారు.

## ఏపీలో గిరిజనులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు

ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ కీలక నిర?యం తీసుకుంది. 'దీపం-2' పథకం కింద ఇప్పటివరకు 5 కిలోల ఎల్‌పీజీ సిలిండర్లను వినియోగిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు, ఇకపై 14.2 కిలోల గ ృహ వినియోగ సిలిండర్లను అందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ నిర?యంతో పాటు, వారికి ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందించే ప్రయోజనం కూడా వర్తించనుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం, వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు, తమకు కూడా 14.2 కిలోల సిలిండర్లతో పాటు మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని వర్తింపజేయాలని స్థానిక గిరిజనులు విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తుచేశారు. వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, ఇచ్చిన మాట ప్రకారం ఈ నిర?యం తీసుకున్నారని మనోహర్ తెలిపారు.

**సమస్యకు పరిష్కారం, వేలాది కుటుంబాలకు ప్రయోజనం** గతంలో, కొండ ప్రాంతాల్లో రవాణా సౌలభ్యం కోసం 2017లో 5 కిలోల సిలిండర్లను ప్రవేశపెట్టారు. అయితే, ఈ చిన్న సిలిండర్లు వినియోగిస్తున్న కుటుంబాలకు, 14.2 కిలోల సిలిండర్ల లబ్ధిదారులతో సమానంగా సబ్సిడీ ప్రయోజనాలు అందలేదు. ఈ వ్యత్యాసాన్ని తొలగించి, గిరిజనులకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మార్పుకు శ్రీకారం చుట్టింది. ఈ నిర?యం ద్వారా రాష్ట్రంలోని 16 జిల్లాల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న సుమారు 23,912 గిరిజన కుటుంబాలు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందనున్నాయి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, ఏలూరు, నంద్యాల, శ్రీకాకుళం, తిరుపతి వంటి జిల్లాల్లోని లబ్ధిదారులు ఈ పథకం కిందకు వస్తారు. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వంపై ఏటా సుమారు రూ. 5.54 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని అంచనా వేశారు.

**పథకం నేపథ్యం, లక్ష్యాలు** గ్రామీణ, పట్టణ పేద మహిళలకు పొగ నుంచి విముక్తి కల్పించే లక్ష్యంతో 1999లో 'దీపం' పథకాన్ని ప్రారంభించారు. కట్టెల పొయ్యిపై ఆధారపడటాన్ని తగ్గించడం, వారి ఆరోగ్యాన్ని కాపాడటం, పర్యావరణ అనుకూల ఇంధనాన్ని ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. తాజా నిర?యంతో గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, వారి ఆర్థిక భారాన్ని కూడా తగ్గించినట్లవుతుంది. ఈ పథకం అమలుకు సంబంధించి హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్), ఇండియన్ ఆయిల్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్) వంటి చమురు సంస్థలతో పాటు జిల్లా కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఏపీ కేబినెట్.

ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ సహచరులు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను అభినందించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఇచ్చిన మాట ప్రకారం విజయవంతంగా డీఎస్సీ నిర్వహించారంటూ కేబినెట్ సహచరులు... మంత్రి నారా లోకేశ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. డీఎస్సీని ఆపేందుకు 72 కేసులు వేసినా, నారా లోకేశ్ దీటుగా నిలబడి ఎలాంటి అవాంతరాలు లేకుండా డీఎస్సీ ప్రక్రియను సజావుగా పూర్తి చేశారని కొనియాడారు. ఇక, పోలీసుల్లో కొందరు డీఎస్సీకి ఎంపికయ్యారని, దాంతో పోలీసు శాఖలో ఖాళీలు ఏర్పడతాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. అయితే, పోలీసు శాఖలో ఖాళీలను సత్వరమే భర్తీ చేసేందుకు ఏవైనా న్యాయపరమైన చిక్కులు వచ్చినా, ఎదుర్కొందామని లోకేశ్ పేర్కొన్నారు. కాగా, ఇటీవలి డీఎస్సీలో దాదాపు 400 మంది వరకు పోలీసులు టీచర్లుగా ఎంపికైనట్టు తెలుస్తోంది.

## కవితపై తెలంగాణ జాగ ృతి నేత రాజారాం యాదవ్ తీవ్ర ఆగ్రహం

**మీరు చేసే పనులు చంద్రబాబు, రేవంత్ రెడ్డికి ఉపయోగపడుతున్నాయని వ్యాఖ్య**

**తెలంగాణను వ్యతిరేకించే శక్తులకు ఊతమిస్తున్నారని ఆగ్రహం**

**రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కల్పిస్తున్నారని విమర్శ**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు తెలంగాణ కోసమే పనిచేస్తారన్న జాగ ృతి నేత ప్రశాంత్**




తెలంగాణ జాగ ృతి నాయకుడు రాజారాం యాదవ్ సంస్థ అధ్యక్షురాలు కవితపై సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఆమె చేస్తున్న వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని వ్యతిరేకించే శక్తులకు ఆమె వ్యాఖ్యలు మద్దతుగా నిలుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా ఆమె ప్రలోభాలకు గురై మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తోందని, ఆ పరిస్థితి నుంచి బయటకు రావాలని సూచించారు. ఆమె మాట్లాడుతున్న మాటలను ఏ టీవీ ఛానల్స్, ఏ పత్రికలు చూపిస్తున్నాయో తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారికి ఆమె వ్యాఖ్యలు ఊతమిస్తున్నాయని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తమకు తెలంగాణ, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు నాయకత్వం ముఖ్యమని స్పష్టం చేశారు.

**తెలంగాణ ద్రోహులకు ఆయుధమిస్తున్నాయి: జాగ ృతి నేత ప్రశాంత్** కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ సంస్థకు చెందిన మరో నేత ప్రశాంత్ అసంత ృప్తి వ్యక్తం చేశారు. కవిత మాట్లాడుతున్న మాటలు తెలంగాణ ద్రోహులకు ఊతమిచ్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని ఆమె ఆలోచించుకోవాలని హితవు పలికారు. కేసీఆర్‌పై విమర్శలు చేసేవారికి ఆమె వ్యాఖ్యలు ఆయుధంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు నిరంతరం తెలంగాణ అభివ ృద్ధి కోసం తపనతో పని చేస్తారని అన్నారు.

## జాతీయ ర్యాంకుల్లో ఆంధ్రా యూనివర్సిటీ సత్తా..

## అభినందించిన మంత్రి నారా లోకేశ్

ప్రతిష‘ాత్మక ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఏటా ప్రకటించే నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) ర్యాంకుల్లో ఏయూ అదుతేమైన ప్రతిభ కనబరిచింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాల (స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ) విభాగంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఘనతతో రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఇదే విభాగంలో 7వ స్థానంలో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ, ఈసారి ఏకంగా మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 4వ ర్యాంకును దక్కించుకోవడం విశేషం. కేవలం ఇదే కేటగిరీలో కాకుండా, ఇతర విభాగాల్లోనూ ఏయూ తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలతో కూడిన జాబితాలో గతేడాది 25వ స్థానంలో ఉండగా, ఈ సంవత్సరం 23వ స్థానానికి చేరుకుంది.

## గణేశ్ మహా నిమజ్జనం

## హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

నవరాత్రుల పాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరే సమయం ఆసన్నమైంది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు ఘట్టమైన గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో పోలీసులు సెప్టెంబరు 6, 7 తేదీల్లో భారీ ట్రాఫిక్ ఆంక్షలను ప్రకటించారు. దాదాపు 28 గంటల పాటు నగరంలోని కీలక మార్గాలలో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు, అదే సమయంలో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. ఈ సమయంలో నగరవాసులు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రధాన శోభాయాత్ర మార్గాలు ఇవే** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా నగరం నలుమూలల నుంచి విగ్రహాలు హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ మార్గ్ వైపు తరలిరానున్నాయి. ఇందులో అత్యంత ప్రధానమైన బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుంచి ప్రారంభమై చాంద్రాయణగుట్ట, చార్మినార్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు సాగుతుంది. అదేవిధంగా, సికింద్రాబాద్ ప్రాంతం నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలను ఎంజే మార్కెట్ వరకు మాత్రమే అనుమతిస్తారు. ఈ ప్రధాన మార్గాలన్నింటిలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.

**ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యామ్నాయాలు** నగరంలోని వివిధ జోన్లలో ట్రాఫిక్‌ను భారీగా మళ్లించనున్నారు. ముఖ్యంగా సౌత్ ఈస్ట్ జోన్‌లో కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఇతర మార్గాల వైపు పంపిస్తారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ వంటి రద్దీ ప్రాంతాలలో కఠినమైన ఆంక్షలు ఉంటాయి. అదేవిధంగా, లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లను పూర్తిగా మూసివేస్తారు. నార్త్ జోన్‌లో పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ చౌరస్తాలలో ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలనుకునే వారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవడం సురక్షితం. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మళ్లిస్తారు. ఆర్టీసీ బస్సులు సైతం రద్దీ సమయాల్లో మెహిదీపట్నం, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ వరకు మాత్రమే వచ్చి వెళ్లనున్నాయి.

**భారీ వాహనాలపై నిషేధం, పార్కింగ్ సౌకర్యాలు** నిమజ్జనం సందర్భంగా నగరాన్ని ట్రాఫిక్ రద్దీ నుంచి కాపాడేందుకు భారీ వాహనాలపై నిషేధం విధించారు. సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి 11 గంటల వరకు నగరంలోకి లారీల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ వాహనాలు కేవలం ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుంది. మరోవైపు, నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులు, ప్రజల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్‌కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ చేసుకోవచ్చు. ప్రభుత్వం తరఫున కూడా పర్యావరణ హిత నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 8 ఎక్స్‌కవేషన్ పాండ్లను సిద్ధం చేశారు. ఏదైనా సహాయం లేదా సమాచారం కోసం ప్రజలు 040-27852482, 8712660600, 9010203626 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.




## డ్రగ్స్ మాఫియాపై ఏపీ సర్కార్ యుద్ధం..

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. స్మగ్లర్ల నెట్ వర్క్ పై ఉక్కుపాదం మోపడంతో పాటు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాను అరికట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలకు ఉపక్రమించింది. ఉండవల్లిలో గురువారం హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు నారా లోకేశ్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఈగల్ బ ృందం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గంజాయి సాగును అరికట్టేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఉపసంఘం సూచించింది. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో సాగవుతున్న గంజాయిని గుర్తించేందుకు డ్రోన్లు, శాటిలైట్ చిత్రాలను ఉపయోగించాలని స్పష్టం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ఈ చిత్రాలను విశ్లేషించి, సాగు జరుగుతున్న ప్రాంతాలను కచ్చితంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని సరిహద్దుల్లో రవాణాను పూర్తిగా నిరోధించాలని పేర్కొంది. మాదకద్రవ్యాల నియంత్రణలో సమాచార విశ్లేషణ అత్యంత కీలకమని ఉపసంఘం అభిప్రాయపడింది. క్షేత్రస్థాయి సమాచారం, కేసుల పురోగతి, నిఘా వర్గాల నివేదికలు, డ్రోన్ చిత్రాల విశ్లేషణ వంటి అన్ని అంశాలను ఒకేచోట పర్యవేక్షించేందుకు ఆర్టీజీఎస్ ద్వారా ఒక ప్రత్యేక డ్యాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించింది. హాట్ స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో ప్రజల నుంచి సమాచారం సేకరించి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. యువతను డ్రగ్స్ బారి నుంచి కాపాడేందుకు విద్యాసంస్థల్లో విస్త ృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఉపసంఘం ఆదేశించింది. ప్రతి నెలా ఒక శనివారం 'ఈగల్ క్లబ్స్' ద్వారా గంజాయి దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించాలని తెలిపింది. మరోవైపు, అమాయక గిరిజనులను గంజాయి సాగుకు పావులుగా వాడుకుంటున్నారని, ఐటీడీఏల ద్వారా వారికి అవగాహన కల్పించాలని సూచించింది. డ్రగ్స్ కు బానిసలైన వారిని బయటకు తీసుకువచ్చేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి-అడిక్షన్ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, దీనికోసం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించింది. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చూడాలని, చార్జిషీట్లను సకాలంలో దాఖలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు దిశానిర్దేశం చేసింది.

## ఎరువుల దుకాణంపై రాళ్ల దాడి

అనంతరం షాపు యాజమానితో మాట్లాడి రైతులను క్యూలైన్‌లో నిలబెట్టి అందులో ఉన్న 180 బస్తాల యూరియాను రైతులకు అందించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో రైతులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వెంటనే యూరియా ఇవ్వాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఒక దశలో క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట జరిగింది. యూరియా పంపిణీ చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లిలో రాస్తారోకోలు నిర్వహించారు. గంటల కొద్దీ క్యూలో నిల్చున్నా యూరియా ఇవ్వడం లేదంటూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్‌పేటలో రైతులు వ్యవసాయ అధికారి మణిదీపికను దిగ్బంధించారు. భద్రాద్రి జిల్లా ఇల్లెందు వ్యవసాయ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. పది రోజులుగా తిరుగుతున్నా ఒక్క యూరియా బస్తా కూడా దొరకడంలేదంటూ మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఇల్లెందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై భారీ సంఖ్యలో రైతులు రాస్తారోకో నిర్వహించగా.. ఇద్దరు రైతులు పురుగు మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా ధర్మారావుపేటలో వందలాది మంది రైతులు పంపిణీ కేంద్రానికి ఎగబడడంతో తోపులాట జరిగి.. పలువురు మహిళా రైతులు స్ప ృహ తప్పి పడిపోయారు.

**యూరియా పంపిణీకి సిరా గుర్తు !** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం తీలేర్ సింగిల్‌విండో వద్ద యూరియా కోసం రైతులు భారీ సంఖ్యలో పోటెత్తడంతో అధికారులు.. ఎన్నికల మాదిరిగా రైతుల వేళ్లకు సిరా గుర్తు వేసి.. టోకెట్లు ఇచ్చారు. అనంతరం వరుసగా యూరియా పంపిణీ చేశారు. గంటల కొద్దీ క్యూలో నిలబడిన స్ప ృహ తప్పి పడిపోయిన తీలేర్‌కు చెందిన రైతు మణెమ్మను ఆస్పత్రికి తరలించిన అనంతరం.. అధికారులు ఈ విధానాన్ని అమలు చేశారు.

**600 బస్తాల యూరియాతో లారీని పట్టుకున్న పోలీసులు** దొడ్డిదారిన 600 బస్తాల యూరియాను తరలిస్తున్న లారీని వికారాబాద్ జిల్లా పరిగిలో పోలీసులు పట్టుకుని పోలీసస్టేషన్‌కు తరలించారు. మాదారంలోని పవన్‌ప్లైవుడ్ కంపెనీకి సంబంధించినదని, అయితే అది పరిశ్రమలకు ఉపయోగించే యూరియా అని కంపెనీ యాజమాన్యం చెప్పడంతో వ్యవసాయాధికారులకు లేఖ రాశామని పోలీసులు తెలిపారు.

## మోహిత్‌పై ప్రశ్నల వర్షం

మద్యం స్కామ్‌లో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో 'సిట్' అధికారులు విస్తృతంగా సోదాలు జరిపారు. అధికారులు రెండు బ ృందాలుగా విడిపోయారు. ఒక బ ృందం ఇంట్లో తనిఖీలు చేపట్టగా... మరో బ ృందం చెవిరెడ్డి తనయుడు మోహిత్ రెడ్డిని విచారించింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్యకలాపాలపై లోతుగా ప్రశ్నించినట్లు సమాచారం. అధికారులు రెండు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, సీసీ కెమెరాల హార్డ్ డిస్కులు, పలు రికార్డులు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి బుధవారం మధ్యాహ్నమే 'సిట్' చేరుకోగా ఇంటికి తాళం వేసి ఉంది. చెవిరెడ్డి సతీమణి లక్ష్మి, తనయుడు మోహిత్‌రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి వచ్చారు. తిరుపతి రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో 15 మందితో కూడిన సిట్, విజిలెన్స్ అధికారులు చెవిరెడ్డి ఇంటికి చేరుకున్నారు. గురువారం రాత్రి కూడా ఈ విచారణ కొనసాగింది.

**సుదీర్ఘ విచారణ** బుధవారం చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో చేపట్టిన తనిఖీల ఆధారంగా అధికారులు ప్రశ్నావళి సిద్ధం చేసుకున్నారు. మోహిత్ రెడ్డిని సుదీరంగా ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఆయన 39వ నిందితుడు. ఆయన రూ.600 కోట్లకుపైగా విలువైన రియల్ ఎస్టేట్ లావాదేవీలు సాగించినట్టు గుర్తించిన సిట్ అధికారులు... ఆ వివరాలు అడిగారు. మోహిత్‌రెడ్డి, విజయానందరెడ్డి ఉమ్మడిగా చేస్తున్న వ్యాపారాలపై ఆరా తీశారు. కల్యాణ వెంకటేశ్వర స్వామి (కేవీఎస్) ఇన్‌ఫ్రా, సీఎంఆర్ ప్రాజెక్ట్స్, మ్యాచ్ కార్న్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాంప్ మ్యాన్ పవర్ సర్వీసెస్, చెవిరెడ్డి, మునిరెడ్డి, రోశమ్మ గార్డెన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీమ్ స్పేసెస్ ఎల్ఎల్‌పీ తదితర సంస్థల్లో ఎవరెవరికి భాగస్వామ్యం ఉందని అడిగినట్టు తెలిసింది. పెట్టుబడులు ఎలా వచ్చాయి? వాటికి ఆధారాలేమిటి? జీఎస్టీ చెల్లిస్తున్నారా? ఆడిట్ రిపోర్టులు ఉన్నాయా? ఆయా కంపెనీల టర్నోవర్ తదితర ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. రిపోర్టుల కోసం ఆడిటర్‌ను పిలిపించాలని కోరగా... ఆడిటర్ సెలవులో ఉన్నట్లు మోహిత్ సమాధానమిచ్చినట్లు సమాచారం. ఇక... మోహిత్, విజయానంద్‌రెడ్డి పేరిట తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్‌లలో ఉన్న పలు కంపెనీలకు రిజిస్ట్రేషన్లే లేవని గుర్తించినట్టు తెలిసింది. చెవిరెడ్డి కుటుంబానికి సంబంధించిన సంస్థలు, వ్యక్తిగత డ్రైవర్లు, మేనేజర్లు, పీఆర్వోలు, గన్‌మెన్ సహా సిబ్బంది అందరి వివరాలను సిట్ సేకరించినట్టు తెలిసింది.

## బాబు రాజకీయ అరాచకవాది

యూరియా కొరతపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో వైసీపీ నేతలు అసహనంతో రగిలిపోతున్నారు. సర్కారు, సీఎం చంద్రబాబుపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. గురువారం మీడియా సమావేశం పెట్టి మరీ వైసీపీ ముఖ్యనేత సజ్జల రామక ృష్ణా?రెడ్డి నోరు పారేసుకున్నారు. 'తలకుమాసినోడు..పనికిమాలినోడు..' అంటూ మంత్రి లోకేశ్‌పై తిట్ల దండకం అందుకున్నారు. కేసులు పెడుతున్న అధికారులకు మూడేళ్ల తర్వాత మ్యూజిక్ మొదలవుతుందంటూ ఏకంగా బెదిరింపులకు దిగారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలను బుధవారం మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు హెచ్చరించిన విషయం తెలిసిందే. అలాగే, లిక్కర్ స్కామ్ కేసులో సజ్జల కుమారుడు భార్గవరెడ్డి పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తాడేపల్లి ప్యాలెస్ ప్రాంగణంలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో 'ఎంపిక' చేసిన మీడియా సమక్షంలో చంద్రబాబుపై సజ్జల రెచ్చిపోయారు. "చంద్రబాబు అరాచకవాది. బెదిరింపులకు దిగుతున్నారు. యూరియా కొరతపై మాట్లాడిన రైతులందరినీ వైసీపీ నేతలుగా చిత్రీకరిస్తున్నారు. జైలుకు పంపుతానంటూ పబ్లిక్‌గా బెదిరిస్తున్నారు. చంద్రబాబే క ృత్రిమ కొరత స ృష్టించారు. బ్లాక్‌మార్కెట్‌కు తరలించి వందల కోట్లు దోచుకుంటున్నారు." అంటూ విమర్శించారు. డీఫాక్టో సీఎంగా వ్యవహరిస్తూ.. కమీషన్లపై లోకేశ్ ద ృష్టిపెట్టారని విమర్శించారు. లిక్కర్ స్కామ్ జరగనేలేదని సజ్జల క్లీన్‌చిట్ ఇచ్చేశారు. తన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి కంపెనీ పెట్టినా .. లావాదేవీలు జరపలేదన్నారు. ఆ కంపెనీకి అసలు బ్యాంకు అకౌంటే లేదన్నారు. లిక్కర్ సిట్ .. ప్రభుత్వ సానుకూల మీడియా సంస్థల బ్యూరోలా పనిచేస్తూ ...రోజూ ప్ర?ధాన శీర్షికలకు వార్తలు అందిస్తోందని విమర్శించారు.

# మాడుగులకు విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలి



**- స్కూల్ కి వెళ్లడానికి అష్ట కష్టాలు పడుతున్న విద్యార్థులు**

**- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ**

కొత్తపల్లి - నంది పత్రిక : మండలంలోని విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి మారుమూల ప్రాంత విద్యార్థులకు బస్సు లేక అష్ట కష్టాలు పడుకున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ అన్నారు గురువారం స్థానిక ఆత్మకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో సిఐ కోటయ్య నాయక్ కు విద్యార్థి బస్సుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. మండలప్రాంతంలోని విద్యార్థులకు మధ్యాహ్న మూడు గంటలకు విద్యార్థి బస్సు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉన్నటువంటి బస్సు మధ్యాహ్నం మూడు గంటలకు బస్సు ప్యాసింజర్ బస్సు కావడంతో శ్రీ శక్తి అమలైనప్పటి నుండి విద్యార్థులకు ఇబ్బంది కరంగా ఉందని వారు అన్నారు. బస్సులలో స్థలం లేక కొత్తపల్లి స్కూల్స్ కు వచ్చినటువంటి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇలాగే విద్యార్థులు ఇబ్బందులు పడితే కొత్తపల్లె మండలానికి వచ్చేటువంటి మార్మూల ప్రాంతాల నుంచి వచ్చేటువంటి పేద, బడుగు, బలహీన. విద్యార్థులు అందరూ కూడా విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. కావున ఇప్పటికైనా విద్యార్థులపై దయవుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఆత్మకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో సిఐ కోట నాయక్ గారు సానుకూలంగా స్పందించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ జగదీష్ లక్ష్మణ్ సంజయ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు బాధ్యతగా సంస్కారవంతులుగా ఎదగాలి



**ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి**

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):నంద్యాల రామకృష? అటానమస్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృషా?రెడ్డి సభాధ్యక్షులుగా ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ప్రొఫెసర్ రామకృషా?రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనదేశంలో వాల్మీకి వేద వ్యాసుడు వంటి వారు గురు స్థానంలో ఉండి అత్యంత ప్రమాణం కలిగిన బృహత్ గ్రంథాలను వేదాలను అష్టాదశ పురాణాలను మనకు వారసత్వంగా అందించినవారు. అపారమైన జ్ఞాన సంపాదన మనకు ఇచ్చారు. కాబట్టి ముందుగా వారిని ఈరోజు మనము స్మరించుకోవాలి. విద్యార్థుల సంస్కారంలో మార్పు రావాలి. ఉత్తర భారత దేశంలో పిల్లలకు చిన్నతనం నుండి పెద్దలకు, తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయడం నేర్పిస్తారు. అలాగే దక్షిణ భారతదేశంలో కూడా విద్యార్థులు పెద్దలకు నమస్కరించడం చిన్నతనం నుండి అలవాటు చేసుకోవాలి. విద్యార్థులు ఎంతో బాధ్యతగా చదువుకోవాలి. ఉపాధ్యాయులు చెప్పే విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి పంచ పరివర్తన అనే నినాదంతో ముందుకు వెళ్లాలి. పర్యావరణాన్ని కాపాడాలి చెట్లను నరకకూడదు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, స్వదేశీ విధానం అవలంబించాలి తద్వారా దేశం ఆర్థిక అభివృద్ధి చెందుతుంది. విద్యార్థి దశలోనే విద్యార్థులు విజ్ఞానదాయకమైన సంస్కారవంతమైన విషయాలను నేర్చుకోవాలి. ముఖ్యంగా ఉపాధ్యాయ దినోత్సవం భారతీయ తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, రాజకీయవేత్త అయినా సర్వేపల్లి రాధాకృష? పుట్టినరోజును పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటూ ఉన్నాము. శ్రీ సర్వేపల్లి రాధాకృష?న్ 1988 సెప్టెంబర్ 5వ తారీఖున తిరుత్తని మద్రాస్ ప్రెసిడెన్స్ లో నిరుపేద కుటుంబంలో జన్మించారు. చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. అయినా పట్టుదలతో చదివి ఎం ఏ ఫిలాసఫీలో పట్టాను పొందాడు. ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం సంస్థలలో వైస్ ఛాన్సలర్ గా ఉన్నతమైన పదవులు చేపట్టారు ఇండియన్ ఫిలాసఫీ ప్రసిద్ధ గ్రంథాన్ని రాశారు. భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా,రెండవ రాష్ట్రపతిగా విశేషమైన సేవలు అందించారు. బ్రిటిష్ ప్రెసిడెంట్ చే నుండి అనేకమైన పురస్కారాలు పొందారు. 1954 లో భారతరత్న ప్రసిద్ధ పురస్కారం పొందారు. కాబట్టి ఇంత గొప్ప మహనీయుడి జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి ఉన్నతమైన స్థానానికి రావాలి. సర్వేపల్లి రాధాకృష్ణన్‌రోజుకు 12 గంటలు చదివేవాడు అలాగే మీరు కూడా లక్ష్య సాధన దిశలో కఠోరమైన శ్రమతో విజయం సాధించే దిశలో ప్రయత్నం చేయాలి. గొప్ప వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకోవాలి. రాధాకృష?న్ వంటి మహనీయుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలి అని విద్యార్థులకు హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కేబీవి సుబ్బయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష? జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ జరుపుకుంటారని. ఒకరోజు విద్యార్థులు అందరూ కలిసి రాధాకృష? గారిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సందర్భంగా ఈరోజు నాకు శుభాకాంక్షలు చెప్పడం కాదు ఉపాధ్యాయుల దినోత్సవం గా జరపాలని కోరారు. అప్పటినుండి యావత్ భారతదేశం సెప్టెంబర్ 5 నా గురువులను పూజించే గౌరవించే సాంప్రదాయం మొదలయిందని అన్నారు. సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల విద్యార్థులు అందరూ కలిసి ఎలైట్ టీం మెంబర్స్ అయినా విజయ్ కుమార్, శశిధర్ రెడ్డి, పవన్, శ్రీలక్ష్మి, కుసుమిత, ఉదయ్ కుమార్ తదితరులు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృషా?రెడ్డి గారిని ప్రిన్సిపల్ సుబ్బయ్య సారి గారిని మెమెంటో శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడిన ప్రసంగాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థి బృందం కళాశాల అధ్యాపకులైన డాక్టర్ యు వి ఎస్ కుమార్, డాక్టర్ లలితా సరస్వతి, శ్రీమతి హిమబిందు, మురళీధర్, సంపత్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మద్దిలేటి, ఆంద్రూస్, నిర్మల జ్యోతి, శ్రీకాంత్, విజయకాంత్ తదితర అధ్యాపక బృందానికి ఘనంగా మెమెంటో శాలువలతో సన్మానించారు. వందన సమర్పణము జాతీయగీతంతో కార్యక్రమము ముగిసినది.





# మహోన్నత గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్



సెప్టెంబర్ 5వ తేదీ అంటే భారతదేశంలో ఒక పండుగ రోజు. ఆ రోజు మనం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మేధావి, తత్వవేత్త, ఉపాధ్యాయుడు, రాజకీయవేత్త మరియు మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం.

**మహోన్నత వ్యక్తిత్వం** 1888 సెప్టెంబర్ 5న తమిళనాడులోని తిరుత్తణిలో జన్మించిన డాక్టర్ రాధాకృష?న్ బాల్యం నుంచే అత్యంత ప్రతిభావంతుడు. వేదాంతం, తత్వశాస్త్రంపై ఆయనకున్న పట్టు అనన్య సామాన్యం. తనదైన ఆలోచనలు, బోధనా పద్ధతులతో విద్యారంగంలో ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. ముఖ్యంగా, తత్వశాస్త్రం అంటే కేవలం కొన్ని సిద్ధాంతాలు, నిబంధనలు కాదు, అది జీవితాన్ని అర్థం చేసుకునే ఒక మార్గం అని ఆయన నిరూపించారు. భారతీయ వేదాంతాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంలో ఆయన కృషి అమోఘం. ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ఆయన చేసిన ఉపన్యాసాలు ఆయన పాండిత్యానికి నిదర్శనం.

**ఒక గురువుగా, మార్గదర్శిగా** రాధాకృష్ణన్ తన జీవితాన్ని బోధనకే అంకితం చేశారు. ఆయన బోధనా వృత్తిని కేవలం ఒక ఉద్యోగంగా చూడలేదు, అది ఒక పవిత్రమైన బాధ్యతగా భావించారు. ఆయన విద్యార్థులకు జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, విలువలను, నైతికతను కూడా నేర్పించారు. విద్యార్థులను దేశ భవిష్యత్ నిర్మాణంలో భాగం చేసే మార్గదర్శకులే నిజమైన ఉపాధ్యాయులు అని ఆయన గట్టిగా నమ్మేవారు. ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక అని, వారిని గౌరవించడం ద్వారానే ఒక దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అనేక సందరాేలలో చెప్పారు. ఒకసారి ఆయన విద్యార్థులు తమ పుట్టినరోజును 'రాధాకృష?న్ డే'గా జరుపుకుంటామని చెప్పినప్పుడు, ఆయన నిరాకరించి, తన పుట్టినరోజును 'ఉపాధ్యాయ దినోత్సవం' గా జరుపుకోవాలని సూచించారు. ఈ ఒక్క సంఘటన ఆయనకు గురువుల పట్ల ఉన్న గౌరవాన్ని, నిస్వార్థ సేవను తెలియజేస్తుంది.

**రాజకీయాల్లో రాణించిన జ్ఞాని** డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ, రాజకీయాల్లోకి అడుగుపెట్టి రాష్ట్రపతిగా కూడా దేశానికి సేవలందించారు. 1952లో ఉపరాష్ట్రపతిగా, ఆ తర్వాత 1962లో రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల్లో సైతం తన మేధస్సు, వివేకం, నిజాయితీతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన తీసుకున్న నిర?యాలు, సూచనలు దేశ పురోగతికి ఎంతగానో తోడ్పడ్డాయి. ఒక తత్వవేత్త, గురువు, విద్యావేత్త అత్యున్నత రాజకీయ పదవిలో ఉండడం భారతదేశానికే గర్వకారణం.

**ప్రాముఖ్యత, స్ఫూర్తి** ఈ రోజున మనం డాక్టర్ రాధాకృష్ణన్ ను ఒక గొప్ప వ్యక్తిగా మాత్రమే కాకుండా, యువతరానికి స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయన జీవితం జ్ఞానం, వినయం, నిస్వార్థ సేవలకు ప్రతీక. ఉపాధ్యాయులను గౌరవించడం, విద్యకు ఉన్నత విలువ ఇవ్వడం వంటి విషయాలను ఆయన మనకు నేర్పారు. నేటి ఆధునిక ప్రపంచంలో కూడా ఆయన ఆలోచనలు, బోధనలు అత్యంత అవశ్యకం. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, దేశ నిర్మాతలైన ఉపాధ్యాయులను మా నంది పత్రిక తరుపున మనస్ఫూర్తిగా అభినందించుకుంటూ, ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం..

## కన్నతల్లి మోకాళ్లపై యువకుడి చివరి శ్వాస..



కాశినాయన, సెప్టెంబర్ 4 (నంది పత్రిక): కాశినాయన మండలం నరసాపురం గ్రామానికి చెందిన బారగజ్జి మహబూబ్ పీరా(23) అనే యువకుడు గురువారం తెల్లవారుజామున ఆయాసం రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యంగా స్పందించి, "లెటర్ కావాలి" అని సమాధానం చెప్పి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తమ సొంత వాహనంలో పోరుమామిళ్ల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకునే లోపే యువకుడు మృతి చెందాడు. "సమయానికి ఆక్సిజన్ వేసి ఉంటే ప్రాణం నిలిచేది" అని వైద్యులు స్పష్టం చేశారు. ప్రజల సేవకోసమే ప్రభుత్వం నియమించిన అంబులెన్స్ సిబ్బంది ఇలా నిర్లక్ష్యంగా ప్రాణాలను తీయడం తీవ్రంగా ఖండనీయమని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది కూడా స్పందించకపోవడం మరొక ఘోర నిర్లక్ష్యమని వారు ఆరోపించారు. మా బిడ్డ మరణానికి కారణం అంబులెన్స్, ఆసుపత్రి సిబ్బందే. వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. సస్పెండ్ చేయకపోతే ఇలాంటి అన్యాయం మళ్లీ జరుగుతుంది" అని బాధిత కుటుంబ సభ్యులు తీవ్రంగా డిమాండ్ చేశారు. "మాకు జరిగిన బాధ ఇంకెవరికీ జరగకూడదు" అని వారు వేదన వ్యక్తం చేశారు.



# శివపురం పెద్ద వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి : సిపిఎం



కొత్తపల్లి - నంది పత్రిక : శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించలని ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు గురువారం శివపురం సింగరాజు పల్లి గ్రామంలో పర్యటించి పార్టీ కార్యకర్తలతో కలిసి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాగు ఉదృతంగా ప్రవహించి శివపురం నుండి జానాల గూడెం వరకు ఉన్న అన్ని గ్రామాలకు రాకపోకలు స్తంభించి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు గతంలో వాగు దాటే సందరరేలో ఇద్దరు వ్యక్తులు వాగు ఉధృతికి కొట్టుకుపోయి చనిపోయిన సందరాేలు ఉన్నాయి ఈ వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీగా గత 20 సంవత్సరాల నుండి గెలిచిన ప్రతి ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తూ ఆందోళన చేయడం జరిగింది ప్రస్తుత ఎమ్మెల్యే జయసూర్య కి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చిన సందరరేగా ఆర్ అండ్ బి అధికారులు 3.5 కోట్లతో అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపమని తెలిపారు కానీ బ్రిడ్జి నిర్మాణం మాత్రం నిధులు లేక ప్రారంభం కాలేదు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దుద్యాల గ్రామానికి వచ్చిన సందరరేగా ఆయనకు కూడా వినతిపత్రం ఇచ్చాం అన్నారు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించడం వల్ల శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగుసమస్య పరిష్కారం కావడం లేదని ఆరోపించారు పెద్దవాగు సమస్యపై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్లు జోక్యం చేసుకొని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సంజీవ రాయుడు ఎన్ దేవకుమార్ ఎన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# కళారాధనలో పద్య పఠనం, ఆంగ్ల రైమ్స్ పోటీలు

**-రాగ యుక్తంగా పద్యాలు ఆలపించిన బాలలు**

**-ఆకట్టుకునే హావభావాలతో ఆంగ్ల రైమ్స్ చెప్పిన చిన్నారులు**







నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మాతృభూమికి కళార్చన" పోటీలలో శుక్రవారం జూనియర్,సబ్ జూనియర్ విభాగాలలో పద్య పఠనం, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ బాలలకు ఆంగ్ల రైమ్స్ పోటీలు నిర్వహించారు. పద్య పఠనం పోటీలలో 110 మంది బాలలు రాగయుక్తంగా పద్యాలాపన తో అలరించారు. 40 మంది చిన్నారులు ఆకట్టుకునే హావభావాలతో ఆంగ్లరైమ్స్ చెప్పారు. న్యాయ నిరే?తలుగా సుజాత , చంద్ర హాస రెడ్డి, గోపాల కృష?, కమలాకర్, నీలకంఠమాచారి, ప్రసాద్ లు వ్యవహరించారు. పోటీలను నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, ఉపాధ్యక్షులు పోసిన సుబ్బారావు, కార్యాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. శుక్రవారం చక్కటి చేతివ్రాత పోటీలు: శుక్రవారం టౌన్ హాల్ ప్రాంగణంలో తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో చక్కటి చేతి వ్రాత పోటీలు నిర్వహించడం జరుగుతుంది. శని ,ఆదివారాలలో నృత్య పోటీలు:శని వారం శాస్త్రీయ, జానపద నృత్య పోటీలు, ఆది వారం ఆధునిక, దేశ భక్తి నృత్యాల పోటీలు సబ్ జూనియర్, జూనియర్,సీనియర్ విభాగాలలో సోలో, బృంద నృత్య క్యాటగిరిలలో నిర్వహిస్తారు.

# బీరువా ప్రదానం చేసిన ఆర్య వైశ్య సంఘం.



బేతంచెర్ల సెప్టెంబర్ 4 ( నంది పత్రిక ). బేతంచెర్ల మండలం గోర్లగుట్ట గ్రామ స్కూలుకు గురువారం బేతంచెర్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంద గడ్డల జనార్ధన్ ఆధ్వర్యంలో స్కూల్ హెడ్ మాస్టార్ మద్దిలేటీ రెడ్డికి బీరువా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల సుధీర్, మట్టా రాజేష్ కుమార్, భీమిశెట్టి రాజేంద్ర కుమార్, బచ్చు లక్ష్మి నారాయణ, పోస్ట్ మాస్టార్ గోపాలయ్య, మరియు స్కూల్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు నాయక్, శివ తీర్థ కుమారి, సయ్యద్ ఫరహత్ జహాన్, నసీమ, పిఎస్ హెచ్ఎం కృష?య్య, నాగరాజు గుర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 7 వ తేది రాహు గ్రస్థ చంద్ర గ్రహణము.



బేతంచెర్ల సెప్టెంబర్ 4 ( నంది పత్రిక ). బాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారముశతభిష నక్షత్ర కుంభ రాశి యందు రాహుగ్రస్థ చంద్ర గ్రహణము సంభవించు చున్నందున, దేవాలయము తలుపులు అదే రోజు మధ్యాహ్నం 1 ( ఒంటి గంట ) వరకు మూసి వేయబడును. తదుపరి మరుసటి రోజు సోమవారం (8వతేది)తెల్లవారుజామున గం. 4:30 ని.లకు దేవాలయ తలుపులు తెరిచి శ్రీ స్వామి అమ్మవార్ల ఆలయాల సంప్రోక్షణ, పుణ్యాహ వాచనము ప్రత్యేక అభిషేఖము జరిపి, అదే రోజు ఉదయము 8 గంటలనుండి భక్తులకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనమునకు అనుమతించ బడును ఈ విషయాన్ని భక్తులు, యాత్రికులు గమనించి దేవస్థానము వారితో సహకరింతురని, శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఉపకమిషనర్ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలియజేశారు.



# యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దు

**-మండల వ్యవసాధికారి అమిరున్నిసా బేగం**



కొత్తపల్లి- నంది పత్రిక : మండలం లోని రైతులకు త్వరలో యూరియా అందుబాటులో ఉంటుందని మండలం వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు. తెలిసిన వివరాల మేరకు ఈ నెల 4,5 తేదీలలో సుమారు 3600 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే వారం మరో 2400 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు మార్క్ ఫెడ్ ద్వారా రైతు సేవ కేంద్రాలకు దిగుమతి అవుతుందని తెలిపారు. మన జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రాల ద్వారా రెవిన్యూ మరియు పోలీసు వారి సహాయ సహకారాలతో రైతులందరికీ యూరియాను పంపిణీ చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటివరకు రైతు సేవ కేంద్రాల ద్వారా మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా 485.98 మెట్రిక్ టన్నుల యూరియాని రైతులకు అందజేసాము. రైతులు 1బి, ఆధార్, మరియు డి బి టి నందు వేలిముద్ర వేయాలి. యూరియా పంపిణీలో రైతులు కూడా అధికారులకు సహకరించాలని తెలియజేశారు. రైతులు యూరియా కొరత ఉందని అపోహలు నమ్మకూడదు మరియు ఆందోళన చెందడం అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలియజేశారు.

# చెరువులో ఆక్రమణలు కట్టడి చేస్తాం



**పోరుమామిళ్ల సెప్టెంబర్ 04 (నంది పత్రిక):** కడప జిల్లా రంగసముద్రం చెరువును ఆక్రమణదారుల నుండి కాపాడుతామని రంగసముద్రం చెరువు నీటి సంఘం చైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు, తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి తిరుమాలశెట్టి సుబ్బారావులు పేర్కొన్నారు. రంగసముద్రం చెరువు ఆక్రమణలను తొలగించేందుకు చెరువు ట్రెంచింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 2024 డిసెంబర్ 16వ తేదీన నీటి సంఘం చైర్మన్‌గా ఎన్నికయ్యానన్నారు. అయితే చెరువులో గత వైఎస్సార్సీపీ పాలనలో నాయకులు యథేఛగా ఆక్రమించి బినామీ పేర్లతో పట్టాలు పుట్టించి పండ్లతోటలు, స్విమ్మింగ్ పూల్, రోడ్లు వేసి ఆయకట్టు క్రింద ఉన్న వ్యవసాయ పొలాలకు నీళ్లు పారకం లేక బీడులుగా మార్చుకున్న పరిస్థితులు చూశామని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, రెవెన్యూ మంత్రి, కడప జిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డీవో, తహశీల్దార్, తెలుగు దేశం పార్టీ బద్వేలు ఇంచార్జి రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు అనేక పిర్యాదులు చేశామన్నారు. దీంతో కలెక్టర్ సూచనలతో ఆర్డీవో అనేక పర్యాయాలు తనిఖీ చేసి, సర్వే చేయించి ఆక్రమణలు తొలగించేందుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వారి ఆదేశాల మేరకు చెరువు చుట్టూ ట్రెంచింగ్ కొట్టిస్తున్నామన్నారు. ఇంకా చెరువులో అక్రమంగా వేసుకున్న విద్యుత్ లైన్లు విద్యుత్ అధికారులు తొలగించడంలో నిర్లక్ష్యం వీడకపోవడంతో వారి ఆక్రమణలు తొలగించడం కొంచెం ఆలస్యం అయిందన్నారు.అదేవిధంగా మల్లకతవ, పోరుమామిళ్ల పెద్ద చెరువుల నుండి నీళ్లు వచ్చే ప్రతి కాలువలో ఆక్రమణలు తొలగించి, పుష్కలంగా నీటిని చెరువులో నింపి రైతుల బీడువారిన పొలాల్లో పచ్చని పంటలతో కళకళలాడేలా చూస్తామన్నారు. చెరువులో ఆక్రమణలు తొలగించడంలో పూర్తి సహాయ సహకారాలు అందించిన రితీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డీవో, పోరుమామిళ్ల తహశీల్దార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# కాలవలు కలవర్టులను సైతం ఆక్రమిస్తున్న పట్టించుకోని గోపవరం రెవెన్యూ అధికారులు

**ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్న ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ డిమాండ్**



**బద్వేల్ సెప్టెంబర్ 04 నంది పత్రిక:** గోపవరం మండలం గోపవరం గ్రామ పొలం సర్వేనెంబర్ 1665 లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటన కార్యక్రమాన్ని దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ.... గోపవరం మండల పరిధిలోని కాలవలు కలవర్టు మరియు ప్రభుత్వ స్థలాలు యదేచ్ఛగా కబ్జారాయలు కబ్జా చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో సెంచరీ ఫ్యాక్టరీ భూములు ఇచ్చినటువంటి వారికి అప్పటి రెవెన్యూ అధికారులు లాటరీ పద్ధతి ద్వారా వారికి భూములు కేటాయించడం జరిగింది ఆ భూములు ఎవరు అమ్మకూడదు కొనకూడదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంతమంది రియల్ ఎస్టేట్ దారులు ఆ భూములు కొనుగోలు చేసి ఆ భూములు పక్కనే ఉన్నటువంటి కాలువలను కలవర్టుల ను ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి పక్కనే ఉన్నటువంటి వారికి లక్షలాది రూపాయలకు అమ్మకాలు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. అలా చేయడం వల్ల నేషనల్ హైవే రోడ్ 67 పక్కనే పెద్ద ఫారెస్ట్ ఉండడం కారణంగా వర్షాకాలంలో ఆ ఫారెస్ట్ నుండి పెద్ద ఎత్తున నీరు ప్రవహించే అవకాశం ఉంది ఈ కబ్జాదారులు ఆ కాలువలు బూర్చి వేయడం వలన పెద్ద ఎత్తున వచ్చిన నీరంతా రోడ్డుపైన నిలిచే అవకాశం భారీగా ఉంటుంది అలాంటి పరిస్థితుల్లో వాహనాల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది కలిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జా గురి అయినటువంటి ఆ స్థలాల దగ్గరికి వెళ్లి తక్షణమే చర్యలు తీసుకుని కబ్జాకు గురైనటువంటి స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పి వి రమణ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య శాఖ కార్యదర్శి ఎన్ ఓబులేసు కమిటీ సభ్యులు సుబ్బరాయుడు ఓబులమ్మ శివ పెంచలయ్య వెంకటేష్ లచ్చమ్మ మరియు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ కే యూరియా ఆర్ ఎస్ కే లో ఈ క్రాప్ట్

**రైతులకు సూచనలు వ్యాపారులకు ఆదేశాలు**



**శిరివెళ్ల : (నంది పత్రిక)** అన్నదాతలకు అవసరమైనటువంటి యూరియాను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఫర్టిలైజర్ డీలర్లకు అలాగే పంటల సాగు చేసిన ప్రతి అన్నదాత ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ వ్యాపారులను ఆదేశిస్తూ రైతులకు సూచనలు ఇచ్చారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా రాబోతున్నదని, ఎవరూ ఆందోళన చెందా ల్సిన పనిలేదన్నారు. ఫర్టిలెజర్ డీలర్లు షాపుల వద్ద స్టాక్ బోర్డులు పెట్టాలని రోజువారీగా అప్డేట్ చేయాలని సూచించారు. యూరియాను రైతులు పంటకు తగిన పోతాదులో వినియోగించారని యూరియా అధిక వినియోగం వల్ల అనర్థాలు తలెత్తే అవకాశం ఉందన్నారు కాంప్లెక్స్ ఎరువులు సైతం పంటకు వాడుతూ అధిక దిగుబడులు సాధించాలని ఆయన అన్నారు డీలర్లు ఎంఆర్పి ధరలకు మించి యూరియాను ఇతర కాంప్లెక్స్ ఎరువులను విక్రయించినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దివ్యాంగులకు అండగా నిలుస్తాం: తెలుగుదేశం యువనేత ఎన్.ఎం.డి. ఫిరోజ్

**-దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం**



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):**తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ వార్డు పర్యటనలో, నంద్యాల 25 వ వార్డు లో నివసించే దివ్యాంగురాలు ప్రభావతి ,తనకు చక్రాల కుర్చీ ఇప్పించి,పెన్షన్ మంజూరు అయ్యేలా చూడమని కోరడం జరిగింది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ్ గౌరీ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష? కు తెలియ చేశారు. గురువారం ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు పురస్కరించుకుని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిరోజ్ చేతుల మీదుగా దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేశారు. ఈ సందరరేగా ఫిరోజ్ మాట్లాడుతూ ఆమెకు పెన్షన్ మంజూరూ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాకా శివశంకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమ్మడి రామకృష?డు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ బద్దెన రమణ మృతి

**కుటుంబానికి న్యాయం చేయాలని నాగార్జున రెడ్డి విజ్ఞప్తి**



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 04 (నంది పత్రిక):** పోరుమామిళ్ల మండలం గానుగపెంట పంచాయతీ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నా బద్దెన రమణ చనిపోవడంతో విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందరరేగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా గానుగపెంట పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తూ ప్రజలందరితో మంచి పేరు సంపాదించుకున్న బత్తిన రమణయ్య మూడు నెలల క్రితం అట్లూరు లో జరిగిన గుడి ప్రతిష్టకు పోయి వస్తూ మోటార్ బైక్ యాక్సిడెంట్ లో తలకు తీవ్రమైన గాయాలతో మూడు నెలలుగా హాస్పిటల్ చికిత్స పొందుతూ నిన్నటి రోజు చనిపోవడం జరిగిందని తెలిపారు.వారికి ఇద్దరు కుమారులు పుట్టుకతోనే కళ్ళు కనపడనివారని, ఒకరికి తొమ్మిది సంవత్సరాలు ఒకరికి ఆరు సంవత్సరాలు వయస్సు ఉందని చెప్పారు. కుటుంబానికి అతనే ఆధారం కాగా, ఆయన మృతి కారణంగా పెద్ద దిక్కు లేకుండా పోయిందని పేర్కొన్నారు. దాదాపు పది లక్షల రూపాయలు ఆయన ఆరోగ్యానికి ఖర్చు చేసినా ఉపయోగం కాలేదని చెప్పారు. కావున ఆయన భార్య ఇంటర్ వరకు చదివి ఉండడంతో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఆమెకు ఇవ్వాలని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఖర్చుపెట్టిన దానికి రిఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఆ కుటుంబానికి మద్దతుగా నిలవాలని కోరారు. గతంలో పులివీడు పంచాయతీ లోని ఫీల్డ్ అసిస్టెంట్ చనిపోయినప్పుడు ఆయన భార్యకు పోస్టు ఇచ్చినట్లు గుర్తుచేస్తూ, ఇప్పుడు కూడా అధికారులు, అధికార పార్టీ నాయకులు తప్పకుండా ఈ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అందరికీ నాణ్యమైన వడ్డీ రేటుతో గృహ రుణాలు

**నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ ఆర్ రామ్నాథ్ బాబు**



**ఆదోని ప్రతినిధి, సెప్టెంబర్ 4, నంది న్యూస్:** రాష్ట్రంలో మరియు జిల్లాలో అదేవిధంగా ఆదోని నియోజకవర్గం లో ప్రతి ఒక్కరు నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అందిస్తున్న సరికొత్త రుణాలను సద్వినియోగం చేసుకోవాలని నివాస్ హౌసింగ్ ఫైనల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ రామ్నాథ్ బాబు తెలిపారు. గురువారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు వెళ్లే ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో నివాస్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గృహ రుణాలు తీసుకునే ప్రతి ఒక్కరికి కూడా తమ సంస్థ అతి తక్కువ వడ్డీకే రుణాలను మంజూరు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో తమ ఫైనల్స్ కంపెనీ ప్రజలకు దగ్గర అయిందని గుర్తు చేశారు. తమ సంస్థ లో ఆస్తి పై రుణం ఇంటి నిర్మాణం అదేవిధంగా ఇంటి కొనుగోలుకు అతి తక్కువ వడ్డీ రేటు తో రుణాలను మంజూరు చేస్తుందని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని ఆయన తెలిపారు. ప్రజలకు తమ కంపెనీ సంబంధించిన అన్ని విషయాలు కావాలంటే స్థానికంగా తమ బ్రాంచ్ మేనేజర్ నల్లన్న అందుబాటులో ఉంటారని తెలిపారు. మరిన్ని విషయాల కోసం 9849704970 ఈ నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థకు సంబంధించిన ఉద్యోగులు చప్పిడి శేఖర్, వేణుగోపాల్, ప్రతాప్ కుమార్, మునిస్వామి,నల్లన్న, స్థానికులు నరేష్, బెల్డన్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**సిరి సంపదలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి**





**కర్నూలు, నంది పత్రిక.....**వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం రాంబొట్ల దేవాలయం లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాగనంపారు. అనంతరం రాంబొట్ల దేవాలయం వద్ద జరిగిన గణనాథుడి లడ్డు వేలం పాటలో లడ్డును 6 లక్షల 1 వేయి రూపాయలకు వరుసగా ఐదోవ సారి నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా.బైరెడ్డి శబరి దక్కించుకున్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సందర్శించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజర్ సెక్రటరీ పి.వి.ఐ. రాజు



**కలసపాడు, సెప్టెంబర్ 04 (నంది పత్రిక):** కలసపాడు మండలం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో, చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు ఆదేశానుసారం, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.వి.ఐ. రాజు హాస్పిటల్ సందర్శించడం జరిగింది.హాస్పిటల్‌లో డాక్టర్ శైలజ గారు, డాక్టర్ సాయి తేజ గారు, సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ, ఎం.పి.హెచ్.ఎ రామతీర్థం అందరినీ కలవడం జరిగింది.వాతావరణ మార్పులు, విపరీతమైన వర్షాల కారణంగా ఎక్కడ చూసినా నీరు నిల్వ ఉండటం వలన విషజ్వరాలు సోకి చాలామంది హాస్పిటల్ పాలవుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రజల నుండి తీవ్రంగా దోచుకుంటున్నాయి.కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని రకాల మందులు ఉంచి, ప్రభుత్వ ఆసుపత్రుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలంటూ కోరడమైనది. ప్రజలకు సత్వరమే చికిత్స అందించడానికి డాక్టర్లు అందుబాటులో ఉండాలని, గ్రామ గ్రామాన 104 సర్వీసులు వెళ్లి వ్యాధిగ్రస్తులకు తగిన మెడిసిన్ ఇచ్చి, అంటు రోగాలు వ్యాపించకుండా జాగ్రత్తలు చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు ఐ. ప్రభుదాస్, పి. ప్రసాద్, ఎస్. సుధాకర్ పాల్గొన్నారు.

# సిరివెళ్లలో వైద్య శిబిరం.

**-డాక్టర్ ఆంజనేయులు నాయక్.**



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్లలో గురువారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధిలోని బలిజపేటలో డాక్టర్ ఆంజనేయులు నాయక్ ఆరోగ్య సిబ్బందిచే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం అతి సాధారణమని ముందస్తు జాగ్రత్తల కోసం ప్రజల్లో అంటు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ఆరోగ్య శిబిరము నిర్వహించినట్లు తెలిపారు. సరైన జాగ్రత్తలతో వ్యాధులనుండి ముప్పును తప్పించవచ్చని తెలిపారు. వైద్య శిబిరంలో జ్వరపీడుతులకు చికిత్స అందించామని తెలిపారు. సిబ్బందిచే ఫీవర్ సర్వే చేయించామని తెలిపారు. మరియు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న కారణంగా ఎక్కువమంది ప్రజలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాల బారిన పడుతున్నారని జ్వరం గాని ఇతర అనారోగ్య సమస్యలు గానీ కలిగినప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకుని చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా డిటిఓ గా జివి.శివారెడ్డి

**-జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిటిఓ**



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా, జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జివి శివారెడ్డి గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## "విద్యా సేద్యం చేసే శ్రమజీవి గురువు"""




కఠిన శిలకు ప్రాణం పోసే నిత్య శిల్పి గురువు ! మట్టిని మాడ్చి కుండగా చేసే చక్కని కుమ్మరి గురువు!! తెలియక చేసే చిన్నారి తప్పులు దిద్ది మంచిని నేర్పే మహనీయుడు గురువు!! గమ్యం తెలియక తికమక పరుగులు తీసే విద్యార్థి జీవితాలకు గమ్యపు దిక్కులు చూపే చక్కని చుక్కాని ని గురువు!! అజ్ఞానపు తిమిరంలో విజ్ఞానపు ఆయుధమై నిలిచే రారాజు గురువు !!భవిష్యత్ ప్రపంచానికి వెలుగులిచ్చే విజ్ఞానపు దీపం గురువు!! క్రమశిక్షణ, కార్యదీక్షతను విద్యార్థి నరనరాల్లో నింపే నిత్య నిర్మాత గురువు!!విద్యా సేద్యం చేసి భవిష్యత్తు ఫలాలను అందించే శ్రమజీవి గురువు!!వేలవేల గ్రంధాల మకరందాన్ని సేకరించి తేనెలొలికే మాటలతో తీయదనాన్ని పంచే అమృత భాండాగారం గురువు!!విజ్ఞానం కోసం పరిగెత్తే జీవితానికి ఆరనిదివిటియై మండే వెలుగు గురువు!!తెలిసి తెలియని వయసులో విద్యార్థి కొని తెచ్చుకునే సమస్యలను తెలివిగా జయించమని చెప్పే ఆధునిక ద్రోణాచార్యుడు గురువు!!తల్లి కడుపులో శిశువు నవమాసాలైతేతల్లి ఒడిలో బాలుడు మూడేళ్ళైతే గురువు బడి ఒడిలో మనిషి జీవితం నిండు నూరేళ్లు...అందుకే గురువుని మరువకు గురువు మాటలను జమ దాటకు. ప్రిన్సిపాల్ తుపాకుల మరియ దాస్ ఏపీ మోడల్ స్కూల్ బేతంచర్ల.

# మెడికల్ కళాశాల విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం







**-విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**-రూ 8.70 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**


నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):నంద్యాల మెడికల్ కళాశాలలోని విద్యార్థులకు చక్కటి తరగతి గదులు, హాస్టల్ వసతులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 8.70 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంట్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓ టీడీఎస్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల నూతన జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల అభివ ృద్ధికి క ృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోరిక మేరకు రైల్వే సి ఎస్ ఆర్ నిధులతో 8.70 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మెడికల్ కళాశాల అభివ ృద్ధికి మరింత క ృషి చేయడం జరుగుతుందన్నారు.కేసీ కెనాల్ మెడికల్ కళాశాలలో లోపల వెళుతోందని ఆ ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు తో పాటు బెంచీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి దాదాపు 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ కార్యక్రమాన్ని 15 రోజుల లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంచి ఫ్యాకల్టీలు ఉన్నారని వీరందరూ విద్యార్థులకు చక్కటి విద్యను అందించి వారికి మంచి భవిష్యత్తు కల్పించాలన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 5.45 లక్షలతో ఓ టీడీఎస్ ప్లాంట్ ప్రారంభంలి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి విజిట్ చేసినప్పుడు ఆసుపత్రిలో థైరాయిడ్ తదితర టెస్టులు నిర్వహించేందుకు ఓ టీడీఎస్ ప్లాంట్ కావాలని అక్కడి వైద్యులు సిబ్బంది అడగడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కూడా 5.45ఓ టీడీఎస్ ప్లాంట్ ను నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఎంతోమంది పేదలు ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## బలపంముక్క పై గురువు గురించి సూక్ష్మ చిత్రాలు

**-గురువే మార్గదర్శి.బలపం పై సందేశచిత్రాలు**

**-చింతలపల్లె కోటేష్**





నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని చిన్న బలపం ముక్క పై వాటర్ కలర్ పెయింటింగ్స్ తో మైక్రో బ్రష్ ద్వారా గురువు యొక్క గొప్పతనం గురించి వేశారు. ఈ చిత్రం 2 గంటల వ్యవధిలో వేశారు.ఈ చిత్రంలో త్రిమూర్తులైన బ్రహ్మ, విష?వు, ఈశ్వరుడు మరియు సర్వేపల్లి రాధాక ృష?న్ , ఒక విద్యార్థి గురువుకు గౌరవ వందనం చేస్తున్నట్లు ఇలా సూక్ష్మ చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ గురువు అంటే ఒక మార్గదర్శి. అజ్ఞానాన్ని తొలగించి వెలుగు చూపించే వ్యక్తి.అందుకే గురు బ్రహ్మ, గురు విష?, గురు దేవో మహేశ్వరా. గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అని అంటారు. గురువులను త్రిమూర్తులతో పోలుస్తారు. సర్వేపల్లి రాధాక ృష?న్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 5 న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నాము. దివంగత రాధాక ృష?న్ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, నీతి గల రాజకీయ నాయకులు, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పదవి చేశారు.1954 లో భారతదేశంలో అత్యున్నత భారతరత్న పురస్కారం అందుకున్నారు. ఎన్నో గౌరవ పురస్కారాలు అందుకున్న వ్యక్తి. ఉపాధ్యాయులలో అత్యంత ఆలోచన కలవారు. ఆయన విద్యాభోధన చేస్తుంటే విద్యార్థులు ఎంతో శ్రద్ధగా వినేవారు. ఉత్తమ విలువలు గల ఉత్తమ ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాక ృష?న్. అందుకే ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటాము. శిష్యులను జ్ఞానవంతులు తీర్చి దిద్దడంలో గురువు యొక్క క ృషి వెలకట్టలేనిది. జీవితంలో ఉన్నత స్థానం ఇచ్చేది గురువే. అందుకే తొలి వందనం గురువుకే.ప్రతి శిష్యునికి పలకమీద బలపం పెట్టి అక్షరాలు నేర్పేది గురువే.అందుకే ఈ బలపం మీద గురువు గొప్పతనం గురించి ఎంతో సందేశమిచ్చే చిత్రాన్ని సూక్ష్మ చిత్రాలతో వేశానని కోటేష్ తెలిపారు. ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు.

## త్రిమూర్తుల రూపం గురువు...!!

ఏమని వర్ణించను ఆ నిలువెత్తు రూపంత్రిమూర్తుల సరసన నిలిచిన స్వరూపం అమ్మానాన్నలను మించిన అపురూపంతరగతిగదిలో వెలసిన ప్రత్యక్ష దైవము.... చేతికి మొలిచెను సుద్దముక్కె ఆరవ వేలుచిటికెన వేలు పట్టి నడిపించే జ్ఞానపు వైపుచేతి బెత్తము తోనే జీవితాన్ని చక్క దిద్దేనుఆ చేతి కలము తో ఎందరో తలరాతను మార్చే..కన్నపుత్రుని కన్న ప్రేమపుత్రుడు మిన్న అని చెప్పేవిశ్వాసాన్ని పెంచి జ్ఞానానికి నమ్మకాన్ని కలిగించే తానొక మహా తరువై విజ్ఞాన ఫలాలను స ృష్టించే జ్ఞానజ్యోతై ఎందరో విజ్ఞానవంతులను వెలిగించే.... నల్లబల్లపై ముత్యాల్లాంటి అక్షరాలను రాస్తూ తెల్లటి పసి హృదయాలలో శాశ్వతంగా నిలిచే సుగంధపు చెక్కె అక్షర పరిమళాలను వెదజలే అజ్ఞానపు చీకటికి అక్షర వెలుగులు ప్రసాదించే.. సమస్త వృత్తులకు తానే సారథ్యం వహించి భావిభారత విద్యార్థులకు వారధిగా ఉండేవిద్యార్థి ఎదుగుదలకు తానే ఒక నిచ్చెనై వెలిసేశిష్యుడి విజయానికి తనువంతా ఉప్పొంగే... ఆలోచనలు రేకెత్తించి ప్రయోగాలకు నాంది పలికే భవిష్యత్తు శాస్త్రవేత్తలను తరగతి గదిలోనే మలిచేనింగిలో ఎగిరే రాకెట్ గుట్టురట్టు చేసి చెప్పేతారాజువ్వలు లాంటి విద్యార్థికి తానే ఇంధనమయ్యే.. అడుగడుగున చెయ్యి తట్టి ప్రోత్సహించేవామనుడిని తివిక్రమునిగా మలచి చూపించేనడిచే గ్రంథాలయమై విజ్ఞాన నదిగా ప్రవహించే విద్యార్థుల భవిష్యత్తును సస్యశ్యామలం చేసె..

కొప్పుల ప్రసాద్, నంద్యాల.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా వైద్యుల స్పెషల్ టీం ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**

కర్నూలు నంది పత్రిక.. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వినాయక నిమజ్జనోత్సవం ద ృష్ట్యా ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ లో పని చేసే ఎమర్జెన్సీ మెడికల్ ఆఫీసర్లు మరియు %ణూూ ,ణూూ,ణూూ%, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు 30 నర్సింగ్ స్టాఫ్, ఇతర సహాయక సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నిమజ్జనోత్సవ సమయంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించడం, అలాగే పలు ప్రాంతాల్లో జరిగే రద్దీ కారణంగా చిన్నపాటి ప్రమాదాలు, గాయాలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆసుపత్రి తరపున ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.అత్యవసర ఔషధాలు, శస్త్రచికిత్స పరికరాలు, రక్త నిల్వలు, ప్రథమ చికిత్స సామాగ్రి నీ పూర్తి స్థాయిలో సిద్ధం చేసి ఉంచామని, ఏ సమయంలోనైనా జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన వైద్య సేవలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.కర్నూలు ప్రజలు నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని కోరుకుంటున్నాను, ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా 24 గంటలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ఎంఒ, డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రమణ్యం, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శారద, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారునికి సౌకర్యంగా ఉండేలా డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, నంది పత్రిక... .కర్నూలు ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను వినియోగదారునికి సౌకర్యంగా ఉండేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు.. ప్రదర్శనను పరిశీలించి, త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను రూపొందించాలని కలెక్టర్ ట్రిపుల్ ఐటీ డిఎం అధికారులను ఆదేశించారు..ఇన్ బిల్ట్ మైక్రోఫోన్, స్పీకర్ సౌకర్యం, తక్కువ శబ్దం కలిగిన ప్రొఫెల్లర్లతో డ్రోన్ ను రూపొందించేలా ప్రయత్నం చేయాలని కలెక్టర్ సూచించారు..అలాగే, సాధ్యమైతే డ్రోన్ పరిమాణాన్ని మరింత సన్నగా సమర్థవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు..ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డిఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె క ృష? నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ మహాసభ లను జయప్రదం చెయ్యండి



**ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.**

బద్వేల్, సెప్టెంబర్ 04 (నంది పత్రిక): సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో కడప నగరంలో జరగనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) 9 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం బద్వేలు లోని స్థానిక ఎస్.సి కళాశాల హాస్టల్ నందు మహాసభల పోస్టర్ లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... సోషలిజం, శాంతి, అభ్యుదయం లక్ష్యాలుగా సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకోసం 1951 జూన్ 25 న ఏర్పడిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థులను పోరాటాల్లో భాగస్వామ్యం చేస్తుందన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి కార్పోరేట్ కి ఊడిగం చేసే విధంగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు.

ఎన్నికల ముందు జీఓ నెంబర్ 77 ను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే హామీని మార్చారని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాల నుండి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి, గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) 9 వ జాతి మహాసభలు సెప్టెంబర్ 12,13,14 తేదీలలో కడప నగరంలో జరగున్నాయని వారు తెలిపారు. ఈ మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలనుండి ప్రతినిధులు హాజరవుతున్నారని వారు తెలిపారు. 12 వ తేది కడప నగరంలో జరగనున్న విద్యార్థి ప్రదర్శనలో విద్యార్థి లోకం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చరు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు లక్కినేని సుహేష్, వెంకటేష్, జైరాం, తిరుపతి, సాయి, రంగస్వామి లు పాల్గొన్నారు.

## కర్నూలు లో గణేష్ నిమజ్జనం ను , నిమజ్జనం శోభా యాత్ర ను పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఐఏఎస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**





కర్నూలు నంది పత్రిక...... కర్నూల్ లో వినాయక నిమజ్జనోత్సవం... భద్రత ఏర్పాట్ల ను పర్యవేక్షించిన ... జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ .గణేష్ నిమజ్జనం సందర్భంగా మొదటగా కర్నూల్, రాంబొట్ల దేవాలయ గణేష్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఐఏఎస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు , మరియు ప్రజా ప్రతినిధులుదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పాతబస్తీలో నిమజ్జనం శోభా యాత్రను జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ కాలినడకన పర్యటించి పరిశీలించారు.భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.వినాయక నిమజ్జనం పూర్తీ అయ్యేవరకు అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇతర శాఖ అధికారుల సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమ%శీ% సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు.వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంట సిఐలు తేజోమూర్తి, రామయ్య నాయుడు, ఎమ్మార్వో రవికుమార్ .మన్సురుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు వేణుగోపాల రాజు, ఖాజావలి ఉన్నారు.



## రహదారికి దూరంగా డంప్ నీటి నిలువలపై పిచ్చి కారి : ఈవో అశ్విని కుమార్

శిరివెళ్ల : (నంది పత్రిక)మండల కేంద్రంలోని తగ్గ బజారు కాపు కాలనీ తదితర ఏరియాలలో వర్షపు నీటి నిలువలపై రసాయనిక మందు పిచికారి చేసి దోమల నిర్మూలనకు కృషి చేసినట్లు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. రుద్రవరం రహదారి ప్రక్కన ఉన్నటువంటి డంప్ యార్డులో ఇటీవల గాలివాన బిబస్తానికి డంపులో ఉన్నటువంటి వేస్టేజీ చెత్తాచెదారం పేపర్లు రహదారికి దగ్గరగా రాగా వాటిని జెసిబి సహాయంతో ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యం కలగకుండా దూరంగా తరలించినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఒకవైపు శానిటేషన్ పనులు ముమ్మరం చేస్తూనే మరోవైపు పరిసరాల పరిశుభ్రతకు నిరంతరం క ృషి చేస్తున్నామని ఈవో పేర్కొన్నారు.



## యూరియా సరఫరాపై రైతులకు శుభవార్త



వెలుగోడు, సెప్టెంబర్ 4 నంది పత్రిక: వెలుగోడు మండలం (నంద్యాల జిల్లా) రైతులకు పంటల సాగుకు అవసరమైన యూరియా లభ్యతపై ప్రభుత్వం నిర?యించింది. ఈ నెల సెప్టెంబర్ 4, 5 తేదీల్లో సుమారు 3,600 మెట్రిక్ టన్నుల యూరియా , అలాగే వచ్చే వారం మరో 2,400 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లా రైతులకు అందుబాటులోకి తెస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ తెలిపారు.మార్క్ఫెడ్ ద్వారా ఈ యూరియా నిల్వలు రైతు సేవా కేంద్రాలు మరియు సహకార సొసైటీల ద్వారా పంపిణీ పారదర్శకంగా జరగడానికి, పోలీసు శాఖ సహకారంతో పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భలోమండల వ్యవసాయ అధికారి స్వాతిమాట్లాడుతూ: “రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయానికి యూరియా కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి రైతులు. సహకరిస్తే అందరికీ సులభంగా యూరియా చేరుతుంది” అని అన్నారు.ఈ నేపథ్యంలో అధికారులు, రైతులు తమ గ్రామాల రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పొందాలని, అనవసర హడావుడి లేకుండా క్రమపద్ధతిలో సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## చెత్తను సంపదగా మలచే కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో..

**సకాలంలో సర్వేలు పూర్తి చేసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు..**







వెలుగోడు, సెప్టెంబర్ 4 నంది పత్రిక:వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలో ఏర్పాటు చేసిన ‘చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని’ గురువారం ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి , డిప్యూటీ ఎంపీడీవో గంధం మురారి సందర్శించారు. స్వఛరేద్ర స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు చెత్త నిర్వహణ, పునర్వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.వారు తదుపరి గుంతకందాల,రేగడగూడూరు సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా ఎంపీడీవో మాట్లాడుతూ: “పీ ఫోర్స్ సర్వేలు సకాలంలో పూర్తిచేయడం అత్యంత అవసరం. ప్రజలకు సమయపూర్వక సౌకర్యాలు అందేలా సిబ్బంది మరింత క ృషి చేస్తున్నారు. చేయాలి” అని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుంకన్న , సచివాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉన్నారు.

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ ఆదివారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆఫ్లైన్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు: 08562246344 వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 4 నంది పత్రిక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం ఆదివారం జిల్లాలో నిర్వహిస్తున్న ఆఫ్లైన్ స్క్రీనింగ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు..అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఏపీ ఫారెస్ట్ సభార్డినేట్ సర్వీసెస్ కు సంబంధించి ఈ నెల 7 వ తేదిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలు భర్తీ కోసం.. ఆఫ్లైన్ స్క్రీనింగ్ పరీక్ష ఉదయం 10.00 %ఖఎ% గంటల నుంచి 12.30%జూఎ% గంటల వరకు,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాల ఆఫ్లైన్ స్క్రీనింగ్ పరీక్ష 3.00%జూఎ% నుంచి 5.30%జూఎ% గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని అన్నారు. అధికారులు పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు** ఏపీపీఎస్సీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షల సందరరేగా పరీక్షలకు హాజరగు అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమాచారం కావాలన్నా ఈ 08562246344 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునని తెలిపారు. ఇందుకు సంబంధించి కంట్రోల్ రూమ్ నందు ఆరు మంది ఉద్యోగులను నియమించామని తెలిపారు. ఈ నెల 5,6 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి 6.00 గంటల మధ్య, 7వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి 11.00 గంటల మధ్య పరీక్షల సమాచారం కోసం అభ్యర్థులు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.



# జిల్లాలో ఎరువుల కొరత లేదు, సొసైటీలో అందుబాటులో ఉన్నాయి

## రైతులు ఆందోళన చెందనవసరం లేదు


## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



వీరవాసరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 4 నంది పత్రిక గురువారం వీరవాసరంలో శ్రీనివాస ట్రేడర్స్, సాయి లక్ష్మి ఫెర్టిలైజర్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు సంబంధించిన గోడౌన్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. యూరియా నిల్వలను సంబంధించిన స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎరువులు కొరత లేదు సరిపడనంత నిల్వలు సొసైటీలో అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. రైతులతో మాట్లాడారు రైతులు ఎవరు ఆందోళన చందవద్దని పిఏసిఎస్ లలో అవసరమైన యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. గత సార్వ పంటలో ఎంత యూరియా అయితే అవసరమైనదో ప్రస్తుతం కూడా అంతే నిల్వలు ఉంచడం జరిగిందని అన్నారు. బయట వదంతులను నమ్మి రైతులెవరు ఆందోళన చెందవద్దని చెప్పారు. ఎంత అవసరమో అంత మాత్రమే వాడాలని సూచించారు. ఒక వ్యవసాయ అనుబంధ పంటలకు మాత్రమే యూరియా ఇవ్వాలని, ఏ ఇతర విధమైన వాటికి స్టాక్ ఇవ్వవద్దని అన్నారు. రైతు యొక్క వ్యవసాయ విస్తీర?ం బట్టి స్టాకును ఇవ్వాలని సొసైటీలను ఆయన ఆదేశించారు. ఎవరైనా ఎరువుల అమ్మకాలలో ప్రభుత్వ నియమాలను పాటించకుండా ఉంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందరరేలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, తాహసిల్దార్, రామాంజనేయులు, మండల వ్యవసాయ శాఖ అధికారి బిస్సీ బాబు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన ఉమేష్ చంద్ర





### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్

### రాష్ట్రాన్ని కదిలించిన ఉమేష్ చంద్ర మరణం : ఎంఎల్ సి ఆలపాటి

### తెనాలిలో స్ఫూర్తి నింపేలా ఉమేష్ చంద్ర వర్ధంతి

### ఆలోచింపచేసిన అతిరధుల ప్రసంగాలు, పేదలకు దుప్పట్ల పంపిణీ

### జన్మదినాన్ని జాగృతి నింపేలా నిర్వహించాలని పెద్దల నిర్ణయం

తెనాలి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 4: నంది పత్రిక ప్రజల కోసం ప్రాణం ధారపోసిన పోలీస్ అధికారిగా ఉమేష్ చంద్రను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు. నిజాయితీ, ధైర్యం, ప్రజాసేవ ఆయన మనకు అందించిన వారసత్వం వంటివని కొనియాడారు. దివంగత ఐపిఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 26వ వర్ధంతి కార్యక్రమం గురువారం తెనాలి చెంచుపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మనోహర్ మాట్లాడుతూ ప్రజాసేవే పరమ ధర్మమని చదలవాడ జీవితం చాటి చెప్పిందని, ఆయన చరిత్ర నేటి పోలీస్ అధికారులకు, యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ధైర్యానికి పర్యాయపదంగా అరాచక శక్తులను అణిచివేసారన్నారు. ఫ్యాక్షన్ గడప కడపలో ప్రజల మనిషిగా గుర్తింపు పొందగలిగారన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా హాజరైన శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి ఆయుధం లేకుండా సాయిధ నక్సలైట్లకు ఎదురు వెళ్లటం ఉమేష్ చంద్ర ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. అఖరి శ్వాస వరకు తన పోరాటం ఆపలేదన్నారు. బుల్లెట్లు శరీరాన్ని చిధ్రం చేస్తున్నా నక్సలైట్లను నిలువరించే ప్రయత్నం చేసారన్నారు. కేవలం మ ృత్యువు మాత్రమే ఆయన సాహసాన్ని నిలువరించగలిగిందని, ఆ క్షణాలే పోలీస్ చరిత్రలో అమర గాథగా నిలిచాయని ఆలపాటి వివరించారు. ఉమేష్ చంద్ర మరణం రాష్ట్రాన్ని కదిలించగా, సంఘటన జరిగిన సంజీవ రెడ్డి నగర్ సెంటర్ తో పాటు తెనాలిలో కూడా ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఉమేష్ చంద్ర సతీమణి, పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిజాయితీ పరుడైన ఒక పోలీసు అధికారిని ప్రజలు ఎప్పటికీ గుర్తు ఉంచుకుంటారనటానికి ఈ వర్ధంతి కార్యక్రమమే నిదర్శనమన్నారు. స్వఛరేధంగా నివాళులు అర్పించేందుకు తరలి వచ్చిన ప్రజలకు చదలవాడ కుటుంబీకురాలిగా క ృతజ?తలు తెలుపుతున్నానన్నారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ తన తండ్రి నుండి దివంగత ఉమేష్ చంద్ర గురించి తెలుసుకుని, ప్రేరణ పొందానన్నారు. తెనాలి డిఎస్పి జనార్ధన్ మాట్లాడతూ పోలీస్ అంటే ఏలా ఉండాలన్న దానిని ఉమేష్ చంద్ర చూపారని, ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది అదే బాటలో పయనిస్తే ప్రజల మెప్పును పొందగలుగుతారన్నారు. ప్రత్యేకించి ఉమేష్ చంద్ర ఎస్పిగా ఉన్న కాలంలో ఆయన దగ్గర పనిచేసిన అధికారులు చెప్పిన మాటలు ఆహుతులను ఆలోచింపచేసాయి. కార్యక్రమంలో తొలుత నాదెండ్ల, ఆలపాటి, చదలవాడ తదితరులు ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చిన్నారులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. సభాకార్యక్రమం తదుపరి కలెక్టర్ నాగరాణి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. పుర ప్రముఖులు, పోలీసు సిబ్బంది ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో చదలవాడ కుటుంబీకులు భుజంగరావు, క్రాంతి, ఉమామహేశ్వరరావు, సాంకేతిక విద్యా శాఖ అధికారులు, కోస్తా జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. చదలవాడ కుటుంబీకుల భావోద్వేగాలు ,అభిమానులు, స్థానిక విద్యావేత్తల ప్రసంగాలు, పలకరింపులు అక్కడి వాతావరణాన్ని మరింత గంభీరంగా, హ ృద్యంగా మార్చాయి.

# డాక్టరేట్ కు అర్హత సాధించిన హాజీ భాష

## టీచర్స్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ కు సన్మానం





బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 4 : బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలలో రసాయన శాస్త్రంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మేసన్ హాజీ భాష డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రఫీ గురువారం సాయంత్రం తెలిపారు. రసాయన శాస్త్రంలో ఉపాధ్యాయుడుగా ఉన్న హాజీ భాష ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో పి హెచ్ డి అవార్డుకు గాను అర్హత సాధించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా కెమిస్ట్రీలో డాక్టర్ ఆఫ్ ఫెలోషిప్ కి అర్హత సాధించారు. ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాదరావు పర్యవేక్షణలో డిజైన్ గ్రీనర్ సింథసిస్ ఆఫ్ న్యూ బయోలాజికల్ యాక్టివ్ ఆఫ్ అమినోపాస్ పెట్స్ మీద థిరీస్ సబ్మిట్ చేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. హాజీ బాష డాక్టరేట్ పొందిన సందరరేగా ఆదర్శ పాఠశాల లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు

**పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం** ఆదర్శ పాఠశాలలో గురువారం సాయంత్రం ఉపాదయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సయ్యద్ అబ్దుల్ రఫీ ఉపాధ్యాయులందరికీ తగిన బహుమతులతో సత్కరించారు. ఉపాధ్యాయులు కూడా ప్రిన్సిపాల్ ను సన్మానించగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

# పారదర్శకంగా యూరియా సరఫరా, పంపిణీ చేస్తున్నాం

### గత ప్రభుత్వంలో కన్నా ఎక్కువ యూరియా మార్క్ ఫెడ్ ద్వారా పంపిణీ చేశాం

### కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవం

### ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ

### వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 4: నంది పత్రిక రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమ ృద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరా లో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. క ృత్రిమ కొరత స ృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ : ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్కె ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు. 2021- 22 నుండి 2023 - 24 వరకు గత వైసిపి మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామని అన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షఅని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. ఎటువంటి రాద్ధాంతం చేయకుండా క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో అందరికి అర్థమయ్యే విధంగా బఫె మాదిరిగా అన్న పదానికి వక్రభాష్యం పలకటం వైసీపీ వారి చౌక బారుతనానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియో గిం చిందన్నారు. రాష్ట్రం లో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతు లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని ,వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని ఈ ప్రభుత్వం అటువంటి అణిచివేత పనులు చేయదని తేల్చిచెప్పారు.



నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. **ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ** అన్నదాత సుఖీభవ- పీయం కిసాన్ పథకం ద్వారా అర్హత గల ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయం అందచేసేందుకు తొలి విడతగా ఇప్పటికే 7 వేల రూపాయలను రైతులకు జమ చేసామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగి ఉండి కూడా ఈ పథకం లబ్ధి పొందని రైతుల కోసం ఆగష్టు 3 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అన్నదాత సుఖీభవ పోర్టల్ లోని గ్రీవెన్స్ మోడ్యూల్ అందుబాటులో ఉంచడం జరిగిందని, సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్ లు రైతుల ఫిర్యాదులు పోర్టల్ లో పరిచారని తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటిని అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం అర్హతా ప్రామాణికాలతో రాష్ట్ర స్థాయిలో ధ్రువీకరణ చేయగా 36,722 మంది అర్హులు గా గుర్తించామని తెలిపారు. అర్హులయ్యుండి లేక , రైతుల బ్యాంకు అకౌంట్ కి లేని కారణంగా కొంతమంది రైతులకు ఈ పథకం లబ్ది అందలేదని, అలాంటి రైతులలో ప్రస్తుతం చేయించుకున్న వారికి అలాగే చేయించుకున్న వారికి, ఫిర్యాదుల ధ ృవీకరణలో అర్హతపొందిన రైతులతో కలిపి మొత్తం 47,161 మందికి సెప్టెంబర్ 4వ తేదీన మొదటి విడత లబ్ది రూ. 5000/- రూపాయల చొప్పున మొత్తం 23.58 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# 'మిషన్ శక్తి' కింద బాలికా సంరక్షణపై అవగాహన కార్యక్రమం




రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 (నంది పత్రిక): బాలికల రక్షణ, విద్య, సాధికారత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మిషన్ శక్తి', 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమాలపై గురువారం రుద్రవరం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా సి.డి.పి.ఓ. తేజేశ్వరి మాట్లాడుతూ, లింగ వివక్షత సమాజానికి హానికరమని, ఆడ, మగ తేడా లేకుండా పిల్లలందరికీ సమానంగా చదువు, సంరక్షణ అందించాలని పిలుపునిచ్చారు. బాలలకు చిన్నప్పటి నుంచే మంచి నడవడిక, విలువలతో కూడిన విద్యను నేర్పిస్తే వారు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని ఆమె అన్నారు. అంతేకాకుండా, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, దాని వల్ల బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య, సామాజిక సమస్యల గురించి వివరించారు. బాల్య వివాహాలను నివారించడం ద్వారా బాలికల భవిష్యత్తును మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ హసీనా బేగం, ఏ.ఎన్.ఎం. ప్రేమకుమారి, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మరియు ఇతర మహిళలు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపుతో రైతాంగానికి ప్రయోజనం



**జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం.**

**తమ విజ్ఞప్తులు ఫలించాయని ఆనందం.**

**పురుగుమందులు, వ్యవసాయ పరికరాల ధరలు తగ్గి రైతులకు లబ్ధి.**

**ప్రధానికి, కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**ఏలూరు,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 4నంది పత్రిక:** జీఎస్టీ శ్లాబుల్లో కేంద్రం తీసుకొచ్చిన మార్పుల పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల విధానాన్ని రెండు శ్లాబులకు తీసుకురావడంతో పాటు, బీడీ ఆకులపై, పలు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించారు. ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు, స్పెసిఫైడ్ బయో పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియంట్స్, స్ప్రింక్లర్లు సహా డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో రైతన్నకి లబ్ధి కలుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. వ్యవసాయ పనిముట్ల, యంత్రాల, కొన్ని రకాల పురుగుమందుల ధరలు తగ్గి రైతాంగానికి మేలు చేకూరుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.

**రైతన్నపై భారం తగ్గించేందుకు ఏలూరు ఎంపీ కృషి..** వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సాగు ఖర్చు పెరిగిపోవటం, పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ ధరలు, కోకో రైతుల సమస్యలపై అనేకమార్లు తాను కేంద్ర వ్యవసాయ, వాణిజ్య శాఖల మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. తమ విజ్ఞప్తులను పరిశీలించి ముఖ్యంగా బయో పెస్టిసైడ్స్, వ్యవసాయ పరికరాలు వంటివాటిపై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చుతూ నిర?యం తీసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి, జీఎస్టీ కౌన్సిల్ కి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, ఏలూరు రైతాంగం తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర?యాల వల్ల ముఖ్యంగా డ్రిప్ పరికరాల ధరలు తగ్గి ఏలూరు జిల్లాలో పొగాకు,



కోకో, పామాయిల్ ఎక్కువగా సాగు చేస్తున్న రైతులకు మేలు జరుగుతుందని, అదేవిధంగా పురుగుమందులు, వ్యవసాయ పరికరాల ధరలు తగ్గి, ఆ మేరకు రైతాంగంపై భారం తగ్గుతుందని ఎంపీ వెల్లడించారు. ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా రైతాంగానికి మేలు జరిగేలా తనవంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

**రైతు ప్రతినిధుల హర్షం..** పురుగుమందులు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని తగ్గించడం పట్ల పలువురు రైతు సంఘాల నాయకులు, రైతు ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆలాగే రైతులు, కార్మిక సంఘాల నేతలు ఎంతోకాలంగా కోరుతున్నట్లుగా బీడీ ఆకులపై జీఎస్టీ 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించడం పట్ల కూడా వారు సంతోషం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గింపు నిర?యం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి తమ కష్ట నష్టాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా పి. సుదర్శన్ ఎంపిక



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా రుద్రవరం మండలం, ఆర్. నాగులవరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న పి. సుదర్శన్ ఎంపికయ్యారు. గత 24 సంవత్సరాలుగా విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేశారు. బోధనతో పాటు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సుదర్శన్ తనదైన శైలిని ప్రదర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారులు ఆయనను మెమొంటో, ప్రశంసా పత్రంతో సత్కరించనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనందుకు పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలి.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మండలంలోని చిన్నకంబలూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్, అలాగే అన్ని సర్వేలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరము సిబ్బందితో సమీక్ష నిర్వహించి గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలని సూచనలు ఇచ్చారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పన్నారు. ఆమె వెంట వీఆర్వో వెంకటనారాయణ, కార్యదర్శి అరవింద నాయక్ సచివాల సిబ్బంది ఉన్నారు.



# లక్ష్యం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలి...!!



**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 4 నంది పత్రిక:** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. ఎంఐ ట్యాంకులు %ు% గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత %ు% ధర నిర?యం, పిఎం కుసుమ్, %జదీ+% మొక్కలు, సౌర/పవన ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వఛ్ఛ ఆంధ్ర అవార్డులు తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు, తదితర అధికారులు నేరుగా హాజరు కాగా... రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పలువురు కలెక్టర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు.. జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం.. వర్షాలు కురుస్తున్నందున జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. స్వఛ్ఛఆంధ్రా అవార్డుల ప్రదానంకు సంబంధించి.. ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. స్థానిక జలవనరులను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలన్నారు. భూగర్భ జల వనరులను పెంపొందించడంతో పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపే చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని, ఖరీఫ్ సీజన్ కు తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని దేవాలయాల్లో కనీస వసతుల కల్పన ఖచ్చితంగా అమలయ్యేలా దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం



కుసుమ్ యోజన పథకంను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయలన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సోలార్ పంపులు ఏర్పాటు, గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లను నెలకొల్పడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించి.. రైతులకు అదనపు ఆదాయం చేకూర్చేలా సంబందిత వ్యవసాయ, నెడ్ క్యాప్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. "స్వచ్ఛ ఆంధ్ర" అవార్డుల ఎంపికపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. అందులో భాగంగా.. స్వఛ్ఛఎన్జీవోలు, స్వఛ్ఛ ప్రభుత్వ అధికారులు, స్వఛ్ఛగురుకులాల ను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.అలాగే.. అభివృద్ధి కార్యక్రమాల పరార్మేన్స్ రిపోర్టును ప్రతి రోజు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## చిలకపాడు పాఠశాలలో అడ్వాన్స్ టీచర్స్ డే వేడుకలు..



**మర్రిపాడు సెప్టెంబర్ 04 నంది పత్రిక :** మర్రిపాడు మండల పరిధిలోని చిలకపాడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అడ్వాన్స్ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ గుండ్ల రమేష్ విశ్రాంతి ఉపాధ్యాయుడు డైట్ పల్లిపాడు వారు మరియు మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య (ఎం ఈ ఓ 1)మరియు ధనలక్ష్మి (ఎం ఈ ఓ 2) పాల్గొనడం జరిగింది. ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సభ అధ్యక్షులుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిహెచ్ మారుతి కేశవ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల యొక్క సందేశాలు మరియు సర్వేపల్లి రాధాకృష? న్ జీవన విధానాన్ని సూర్తిగా తీసుకొని జీవించాలని వీరి యొక్క ప్రసంగాలు విద్యార్థుల యొక్క జీవన ప్రేరణకు కల్పించే విధంగా కొనసాగినవి. తదుపరిగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిధులకు శాలువా తో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లితండ్రులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ మిషన్ గా ఒడ్డు లక్ష్మీదేవి...



**నంది పత్రిక గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవయి గ్రామానికి చెందిన గ్రామం గ్రామ టిడిపి నాయకురాలు శ్రీమతి ఒడ్డు లక్ష్మీదేవి ఆమెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము నారా చంద్రబాబు గారి మరియు లోకేష్ పవన్ కళ్యాణ్ గారి మరియు పాణ్యం నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి వీరి సమక్షంలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక సముచిత స్థానం కల్పించిన లక్ష్మీదేవి గారికి మరియు మండల నాయకులకు గ్రామ ప్రజలకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు..

# అభివృద్ధిలో బహిరంగ చర్చకు సిద్ధమా

**- అభివృద్ధి చేయలేక అసత్య ఆరోపణలా... టిడిపి**

**- టిడిపి నాయకుల జహురుల్లా పైరెడ్డి నాగేశ్వర్ రెడ్డి**

**కొత్తపల్లి - నంది పత్రిక :** గత ఐదు సంవత్సరాల్లో ఏమి అభివృద్ధి చేయలేక అభివృద్ధి చేస్తున్న మాపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అభివృద్ధిలో బహిరంగ చర్చకు తాను సిద్ధమని టిడిపి నాయకులు జహురుల్లా పైరెడ్డి నాగేశ్వర్ రెడ్డి వైసిపి ప్రజాప్రతినిధులకు సవాల్ విసిరారు. గురువారం నందికుంట గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నందికుంట గ్రామాన్ని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేని ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీ బాలరాజు గ్రామ సర్పంచ్ నిత్య లక్ష్మీదేవి అభివృద్ధి చేస్తున్న టిడిపి నాయకులపై విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత వైసిపి పాలనలో గ్రామానికి మీరు ఏమి అభివృద్ధి చేశారో టిడిపి అధికారం వచ్చి 14 నెలల సమయంలో మేము ఏమి అభివృద్ధి చేసాము అన్నది బహిరంగ చర్చకు తాము సిద్ధమన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడి 14 నెలల సమయంలో గ్రామానికి 40 లక్షల నిధులతో సిసి రహదారులు నిర్మించడం జరిగింది. 10 మంది లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరు చేసి ఇవ్వడం జరిగింది.20 లక్షల రూపాయలతో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది. గ్రామాన్ని ఇంత అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జనాధారణ కోల్పోతామన్న భయంతో అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పంపిణీ చేస్తున్న పెన్షన్ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని గ్రామ ఎంపీటీసీ, సర్పంచి టిడిపి నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తూ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు గుర్తు రారా అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అలాగైతే ఆగస్టు 15వ తేదీన పాటించిన ప్రోటోకాల్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎందుకు పాటించారని వారు ప్రశ్నించారు. స్థానిక ఎంపీటీసీ కి గత వైసిపి ప్రభుత్వంలో ప్రోటోకాల్ తెలియదా అని వైసీపీ ప్రభుత్వంలోనే ఎంపీటీసీకి ప్రోటోకాల్ పాటించకుండా అన్ని కార్యక్రమాలు వైసిపి నాయకులే చేసేవారని గుర్తు చేశారు. మా టిడిపి ప్రభుత్వంలో ఎంపీటీసీ బాలరాజు తండ్రి కి పెన్షన్ తెప్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం దే అని గుర్తు చేశారు. పత్రికా ముఖంగా గ్రామ అభివృద్ధిలో ఎవరి హాయంలో జరిగిందో అని బహిరంగ చర్చకు తాము సిద్ధమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి చేయకుండా అభివృద్ధి చేస్తున్న వారికి ప్రజాదారణ చూసి ఓరువలేక అసత్య ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు.

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు



**బనగానపల్లె సెప్టెంబర్ 4 నంది పత్రిక** బనగానపల్లె కొండపేట ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గుండా. హరిప్రసాద్ నంద్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ మరియు డీఈవో చేతుల మీదుగా అవార్డును తీసుకోబోతున్నారు. ఈయన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధనోపకరణాలు ఉపయోగించి బోధించడం, పిల్లలతో మమేకమై వారి స్థాయికి అనుగుణంగా బోధించడం మరియు కృత్యాదార బోధన చేయడం వంటి కార్యక్రమాలు, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, విద్యార్థులు బడికి రాని రోజులలో వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం తెలపడం, విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ నిర్వహించి రోజువారి హోంవర్క్ ను తల్లిదండ్రులకు చేరవేయడం వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం వలన వీరిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు వరించింది.ఈ సందర్భంగా కొండపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం అవార్డు గ్రహీతకు అభినందనలు తెలియజేశారు.

## వేలంపాటలో గణేశ్ లడ్డూను దక్కించుకున్న టీడీపీ ఎంపీ శబరి

**కర్నూలులో అట్టహాసంగా గణేశ్ నిమజ్జనోత్సవం**

**రూ. 6.01 లక్షలకు లడ్డూను దక్కించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి**

**నగరంలో ప్రారంభమైన వినాయక శోభాయాత్ర**

కర్నూలులో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట అందరి దృష్టిని ఆకర్షించింది. కర్నూలు పాతబస్తీలోని రాంబొట్ల ఆలయం వద్ద నిర్వహించిన వేలంలో టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో ఆమె ఏకంగా రూ. 6.01 లక్షల భారీ ధరకు లడ్డూను సొంతం చేసుకున్నారు.మరోవైపు, కర్నూలులో వినాయక నిమజ్జనోత్సవ శోభ నెలకొంది. ఇప్పటికే నగర వీధుల్లో గణనాథుని శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. భక్తులు భారీ సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొంటున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.నేటి మధ్యాహ్నం 3 గంటల నుంచి విగ్రహాల నిమజ్జనాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకోసం వినాయక ఘాట్‌లో 7 క్రేన్లు, స్టాంటన్‌పురంలో మరో 2 క్రేన్లను అధికారులు సిద్ధం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సుమారు 2



వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా నగరంలోని పలు కీలక మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించారు. ముఖ్యంగా రాజ్‌విహార్ కూడలి నుంచి కలెక్టరేట్ వైపు వెళ్లే వాహనాల దారి మళ్లించారు. అలాగే, కలెక్టరేట్, సీ క్యాంప్ మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక



**మర్రిపాడు సెప్టెంబర్ 04 నంది పత్రిక :**

చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొంతు రత్నయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల అభ్యున్నతికి వారు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం పట్ల వారికి మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, 0ంతంతధనలక్ష్మి,మండలంలోని ఉపాధ్యాయులు,బంధుమిత్రులు,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు





నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా నంద్యాల మండలం , గోస్పాడు మండలం , నంద్యాల టౌన్ నుంచి అశేషంగా అభిమానులు తరలివచ్చి కేకులు కట్ చేపించడం జరిగింది. అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు అన్నదాన కార్యక్రమం మరియు పండ్లు బెడ్లు మరియు హాస్పిటల్ శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్లడ్ బ్యాంకు ను ప్రారంభించడం జరిగింది అలాగే నిరుపేద వికలాంగురాలైన మహిళకు వీల్ చైర్ బహుకరించడం జరిగింది

ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నాపై చూపిన ప్రజల ఆదర అభిమానాలకు రుణపడి ఉంటానని అందరికీ కృతజ్ఞత తెలిపారు.





## పోతిరెడ్డి పాడును పరిశీలించిన... కే ఆర్ ఎం బి చైర్మన్ పాండే



జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 4, ( నంది పత్రిక) జూపాడు బంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను గురువారం క ృషా?నది యాజమాన్య బోర్డు చైర్మన్ పాండే పరిశీలించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నిర్మాణం, నీటి లభ్యత, ప్రాజెక్ట్ నుంచి నీటి తరలింపు వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత 20 ఏళ్లలో క ృషా? నదికి జూలైలో వరద వచ్చేదని, జూలై చివర, ఆగస్టు మొదటి వారంలో పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నుంచి నీటిని దిగివకు వదిలే వాళ్ళమని అధికారులు కేఆర్ఎంబి చైర్మన్ పాండేకి తెలిపారు. ఈ ఏడాది జూన్ నెలలోనే క ృష? నదికి వరదలు ప్రారంభమయ్యాయని, 20 ఏళ్ల తర్వాత జూలై మొదటి వారంలో పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. పోతిరెడ్డిపాడు పాత రెగ్యులేటర్ ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీఎల్ పవర్ ప్రాజెక్ట్ గెస్ట్ హౌస్ లో తెలంగాణ ఇంజనీర్లతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్ గ్రిడ్, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఎస్ఈ ప్రతాప్, ఈ నాగేంద్ర, డీఈలు సుబ్రహ్మణ్యం రెడ్డి నగేష్ రఘురామిరెడ్డి, తెలంగాణ ఏ డి ఈ పవన్, ఏఈ రాజశేఖర్, జేఈ విషు?వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## చిన్నపిల్లలకు దారి వేయండి మహా ప్రోభో.

### వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్రం డేవిడ్ రాజ్



రాజుపాలెం సెప్టెంబర్ 4 నంది పత్రిక రాజుపాలెం మండలంలోని వెంగళయపల్లెలో అంగన్వాడి సెంటర్ వద్ద రోడ్డు సరిగా లేనందువల్ల చిన్న పసి పిల్లలు చాలా ఇబ్బందులు పడుతూ అంగన్వాడి సెంటర్ కు వెళుతూ ఉన్నారు. చాలాసార్లు చిన్న పిల్లలు కాలువ లో పడి గాయాల పాలు కూడా అయ్యారు. వర్షం వస్తే అంగన్వాడి సెంటర్ ముందు నీరు ఉద ృతంగా ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ అధికారులు ,పెద్దలు అంగన్వాడి సెంటర్ పిల్లలను గుర్తించి అంగన్వాడి సెంటర్ ముందు దారి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్వాడి సెంటర్ ముందు దారి వేసేంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

## వ్యా.కా.స. జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి.


### జిల్లా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్



రాజుపాలెం సెప్టెంబర్ 4 నంది పత్రిక పాలక ప్రభుత్వాల ఊహాజనిత అభివ ృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నది. మోడీ రాజ్యసభలో బలం లేక అప్రజాస్వామిక ఆర్డినెన్స్ చట్టాలు చేస్తున్నారు. ఎస్.ఈ.జెడ్, ఇండో సోలార్, ల్యాండ్ పుల్లింగ్ పేరుతో పేదల ఆస్తులు కాజేస్తున్నారు. భవిష్యత్ తరాలకు దేశంలో ఆహార ధాన్యాల కొరత రానున్నది. జిల్లాలో భూ కబ్జాలు పెరిగాయి. గ్రామీణ రైతు, కూలీలు ఐక్యంగా ప్రతికటించాలి. గుర్రం డేవిడ్ రాజ్ . 2025 సెప్టెంబర్ 4వ తేదీ తాసిల్దార్ స్థానిక కార్యాలయంలో, జాతీయ కౌన్సిల్ సమావేశాలు కరపత్రాలు విడుదల చేసి అనంతరం గుర్రం డేవిడ్ రాజ్ మాట్లాడుతూ... 2025 సెప్టెంబర్ 8, 9,10, తేదీలలో, కడప నగరంలోని హరిత హోటల్ నందు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ( ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు. ) "జాతీయ కౌన్సిల్ సమావేశాలు" జరుగుతున్నాయని, కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపుర, రాజస్థాన్, తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులతో పాటు, కేరళ ప్రభుత్వ చైర్పర్సన్ మాజీ ఎంపీ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, బెంగాల్ త్రిపుర మాజీ మంత్రులు హాజరవుతున్న ఈ సమావేశాలు జయప్రదం కావాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగే చర్చలు సఫలం కావాలని, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా కమిటీ కోరుకుంటుందన్నారు. నేడు దేశంలో ప్రజలు 100 కి 68 మంది గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ప్రధాన వ ృత్తి వ్యవసాయము, పాడి పరిశ్రమ అని తెలిపారు. వ్యవసాయం లాభదాయకంగా లేదని, పాడి పరిశ్రమ మూతపడిందని, పాలక ప్రభుత్వాలు ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్తు తరాలకు ఆహార ధాన్యాల కొరత రానున్నదని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలక ప్రభుత్వాలు ఊహాజనిత అభివ ృద్ధి పేరిట, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. గతంలో విజన్ 2020 విఫలమైందని, నేడు మళ్ళీ విజన్ 2047 పెట్టారని వారు గుర్తు చేశారు. 2013 సమగ్ర భూ పరిరక్షణ సమగ్ర చట్టంకు తూట్లు పుడిచే విధంగా దొడ్డిదారిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 2018 సవరణ చట్టం ఒక్క శాతంగా ఉన్న కార్పొరేట్, బడ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకురావడానికి ప్రయత్నించిందని, ఢిల్లీ కేంద్రంగా రైతాంగ ఉద్యమం ఒకటిన్నర సంవత్సరం మొక్కవోని ధైర్యంతో 605 మంది ప్రాణ త్యాగాలతో తిప్పికొట్టారన్నారని గుర్తు చేశారు. చట్టాలను అమలు చేయాల్సిన పాలకులే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. రాజ్యసభలో బిజెపి కి బలం లేక ప్రజాస్వామిక పద్ధతుల్లో ఆడియన్స్ రూపంలో చట్టాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. జిల్లాలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, చేతి వ ృత్తి దారుల, మైనార్టీ, ఒంటరి మహిళల, పేద రైతుల భూములను అన్యక్రాంతం చేసుకుంటున్నారని వారి అరణ్య రోదన వినేవారు లేకుండా పోతున్నారని వారు గుర్తు చేశారు. జిల్లాలోని అధికారులు రాజకీయ ఒత్తిళ్ళను ఎదుర్కొంటున్నారని, కొద్దిమంది లంచాలకు లొంగిపోతున్నారని, తప్పుడు పనులు చేయలేక సెలవులు పెట్టి పోతున్నారని, పేద ప్రజలు కోర్టుల్లో న్యాయపోరాటాలకు సంసిద్ధం కావాల్సిన దుర్గతి ఏర్పడిందని వారు తెలిపారు. కరపత్రాల విడుదలలో ఓబయ్య, పవన్, షరీఫ్, ఖలీల్ పాల్గొన్నవారు , పాల్గొన్నారు.

## అన్నం పెట్టె రైతులకు దిక్కు తోచని స్థితిలోకి నెట్టేసిన కూటమి సర్కార్ -

### ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 4 నంది పత్రిక అదిగో వచ్చేస్తుంది ఇదిగో వచ్చేస్తుంది అని రైతులకు మభ్య పెడుతున్నారు కానీ యూరియా అయితే రైతులకు అందడం లేదు.. ఈ రోజు బ్లాక్ లో యూరియా మూట వెయ్యి రూపాయలు పట్టి కొందాం అనుకున్నా దొరకడం లేదు. ఇలాంటి దౌరాగ్యే పరిస్థితి ఎప్పుడూ లేదు. రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతులకు యూరియా అందించాలి. ఏటా 7 లక్షల టన్నుల యూరియా అవసరం. కూటమి ప్రభుత్వం 4-5 లక్షల టన్నులు ప్రైవేటు వ్యాపారస్తులకు ఇచ్చేసింది.. తిరిగి వాళ్ళే యూరియా అమ్ముకున్నారు అంటోంది. బస్తా ఎక్కువ ధరపెట్టి కొనాలన్నా దొరకడం లేదు. వరి పంటలు సాగు చేసే సమయంలో ముఖ్యంగా కావలసిన యూరియా మునుపెన్నడూ లేని విధంగా కొరత రావటం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఒక్క యూరియా బస్తా కూడా రైతులకు అందడం లేదు. పక్క రాష్ట్రాలకు యూరియా తరలించి సొమ్ము చేసుకుంటే కఠిన చర్య

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు మండల ఉపాధ్యాయులు





మహానంది సెప్టెంబర్ 04 (నంది పత్రిక):- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మహానంది మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న సోషల్ టీచర్ (టీజీటి)మహమ్మద్ సలీం,మసీదుపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జి.నాగేంద్ర కుమార్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిని ఎంఈఓ రామసుబ్బయ్య,ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

## దేశ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం



మహానంది సెప్టెంబర్ 04 (నంది పత్రిక):- దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే లక్ష్మణరావు అన్నారు. మహానంది మండల కేంద్రం ఎం. తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక ృష?న్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి దోహదపడాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి మెట్లు అని, విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులుగా మంచి గుర్తింపు పొందుతారన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి,శాలువాలు కప్పి, జ్ఞాపకను అందజేసి సన్మానం చేశారు.

## ఎల్ఐసి సంస్థకు మాత్రమే సావరింగ్ గ్యారెంటీ ఉంది..



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణంలో జీవిత బీమా సంస్థ శాటిలైట్ కార్యాలయంలో గురువారం సాయంత్రం 69 వ బీమా వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ నెల 1 నుండి జీవిత బీమా సంస్థ వారోత్సవాలు ప్రారంభమయ్యాయిన్నారు. మార్కెట్లో ఎన్నో ప్రైవేట్ కంపెనీలు ఉన్నప్పటికీ, ఎల్ఐసి సంస్థకు ఏది ధీటు రాదన్నారు. పాలసీదారుల నమ్మకానికి ప్రతీక అయిన ఎల్ఐసిసంస్థకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ శావరింగ్ గ్యారెంటీ ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఏ ఓ మురళీధర్, డి వో లు ఏజెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు యూటీఎఫ్





ప్యాపిలి,సెప్టెంబర్ 04. ఉత్తమ ఉపాధ్యాయులకు యూ టి ఎఫ్ నాయకులు మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని హుస్సేనాపురం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సర్వజ్ఞ మూర్తి, నేరేడుచెర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివుడు మరియు ప్యాపిలి కిందిగేరి పాఠశాల ఉపాధ్యాయులు హరినాథ్ రెడ్డి లకు యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ తరఫున హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైన వారిని ఉద్దేశించి యూ టి ఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యారంగ అభివ ృద్ధికి క ృషి చేస్తున్న ప్రతి గురువుకూ గౌరవం దక్కాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉపాధ్యాయ బహుమతులు అందుకున్న ఉపాధ్యాయులకు యూ టీ ఎఫ్ మండల శాఖ హ ృదయపూర్వక అభినందనలు తెలుపుతుందని,హుస్సేనాపురం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సర్వజ్ఞ మూర్తి ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనందున వారికి యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ తరఫున హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామని,సర్వజ్ఞ మూర్తి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు,సమాజంలో ఉన్న మూఢనమ్మకాల నిర్మూలనకు,యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా డోన్ లో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో చాలా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థుల కు సమాజంలోని గొప్ప గొప్ప సంఘ సంస్కర్తల జీవిత విశేషాలు తెలియపరుస్తూ వారిని చైతన్యం చేయడంలో తనకు తానే సాటి..అని అటువంటి ఎన్నో ఉత్తమ గుణాలు కలిగిన సర్వజ్ఞ మూర్తి కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు.

## కేసముద్రం(వి) ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



కేసముద్రం, సెప్టెంబర్ 04(నంది పత్రిక):డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా పూలమాలలు తెచ్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్న హరినాథ్, ఉపాధ్యాయులు గుండు సురేందర్, వెలమాల భాస్కర్, వీసం నర్సయ్య అప్పాల నాగరాజులను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుల సేవలను స్మరిస్తూ విద్యార్థులు ఉపన్యసించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష్ణన్ ఆదర్శ ఉపాధ్యాయుడని, అతని సేవలను గుర్తించిన విద్యార్థులు రాధాక ృష్ణన్బదిలీ సందర్భంలో అతనిని బండిపై ఎక్కించుకొని స్వయంగా లాక్కుంటూ తీసుకెళ్లి తమ అభిమానాన్ని చాటుకున్నారని వివరించారు. అలాంటి మహోన్నత వ్యక్తిత్వం గల రాధాక ృష్ణన్ వలే ఉపాధ్యాయులు కూడా ఆదర్శంగా పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులకు ఎంపికైన పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

**పాములపాడు సెప్టెంబర్ 4 (నంది పత్రిక )** ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా పాములపాడు మండలంలోని శ్రీ వివేకానంద విద్యావిహార్ ఉన్నత పాఠశాలలో విశిష్టమైన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు చేర్చిందని పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్సార్ గోపాల్ అన్నారు.

**ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ముగ్గురు** ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన నెమలిపురి శారద, శీలం యమునా రాణి, షేక్ ఆఫ్రీన్లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగానియమితులయ్యారు. విద్యా రంగంలో సాధించిన ఈ విజయాలు పాఠశాలకు గర్వకారణమని అయన పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి బుక్కా నరేంద్ర ప్రభుత్వ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పాఠశాల గౌరవాన్ని మరింత పెంచిందని విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు ఆయన విజయానికి కారణమని గుర్తుచేశారు.సన్మాన సభలో హర్షం సన్మాన సభలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు పూలదండలతో పూర్వ విద్యార్థులను ఆహ్వానించగా, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందరరేగా శ్రీ వివేకానంద హై స్కూల్ పూర్వ విద్యార్థులు, నెమలిపురి శారద శీలం యమునారాణి, బుక్కా నరేంద్రులు మాట్లాడుతూ "మా పాఠశాలే మాకు బలమైన పునాది వేసిందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లనే మేము ఈ స్థానాలకు చేరుకున్నామని ఈరోజు మమ్మల్ని గౌరవించడం మాకు గర్వంగా, బాధ్యతగా అనిపిస్తోంది" అన్నారు. పాఠశాల నిర్వాహకులు రాయపాటి దేవిక మాట్లాడుతూ "మా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో నిలదొక్కుకోవడం ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శం. కృషి, పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని ఇవి నిరూపిస్తున్నాయి" అని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో 13 మంది పూర్వ విద్యార్థులు హార్టికల్చర్ అగ్రికల్చర్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వివేకానంద ఉన్నత పాఠశాల ప్రతిష్టను పెంపొందించారన్నారు.




విద్యతోపాటు, సామాజిక స్పృహ కల్చరల్ యాక్టివిటీస్, పెద్దలపట్ల గౌరవం వంటి అనేక అంశాలపై విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం వల్లే ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడడానికి పాఠశాల వేదికగా మారిందన్నారు ఈ సందరరేగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యావ్యవస్థలో సర్వేపల్లి రాధాకృష? చేసిన సేవలను కొనియాడారు. ఈ సందరరేగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ మెమెంటోలను శాలువాలతో సన్మానించారు. ఎస్సే రైటింగ్, వరుణ్ స్పీచ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ నగదు బహుమతిగా 600 /- షేక్ అలీషా ద్వితీయ బహుమతికి 400 రూపాయలు సయ్యద్ అయాజ్ అలీ, తృతీయ బహుమతుల కింద 200 రూపాయలు ఎం ఉమా శ్రీ నగదు బహుమతులతో పాటు మెమెంటోలు ప్రశంసా పత్రాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎన్ శారద ఎస్ యమునారాణి, కానిస్టేబుల్ ఎంపికైన బుక్కా నరేంద్ర, వివేకానంద హై స్కూల్ ఉపాధ్యాయులు సి బాలకృష?మ్మ, ఎం సురేంద్ర, ఎస్ హబీబుల్లా , రామస్వామి, నారాయణ ఆచారి, విజయ్, జయలక్ష్మి, నసీమా, అరుణ, పుష్ప మైథిలిప్రియ, రాణి షాజహాన్, ఇంద్రకళ, నూతన ఉపాధ్యాయురాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బనగానపల్లె, కోవెలకుంట్లలో మద్యం బార్ దుకాణాలకు అనుమతి లేదు...

## పర్మిట్ రూములకే అనుమతి

**బనగానపల్లె సెప్టెంబర్ 4 నంది పత్రిక** బనగానపల్లె, కోవెలకుంట్ల లో గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన మద్యం బార్ షాప్ లకు ప్రస్తుతం అనుమతి లేకుండా పోయింది. కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాలు మేజర్ పంచాయితీ లు మాత్రమే నని అధికారులు తేల్చడంతో ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన బార్ పాలసీ విధానంలో ఈ ప్రాంతాలు లేకుండ పోయాయి దింతో ప్రస్తుతం నడుస్తున్న వైన్ షాప్ ల వద్ద పర్మిట్ రూంలకే ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈ పర్మిట్ రూములకు మద్యం దుకాణదారులు అదనంగా 7నుండి 7.30 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిభందన విధించింది. దింతో మద్యం దుకాణాల యజమానులు సొమ్ములు చెల్లెంచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నియెజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న 24 షాపుల్లో పర్మిట్ రూములు నడుస్తన్నాయి. అయితే పర్మిట్ రూమ్ అనుమతికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో దుకాణదార్లు ఇబ్బందులు ఎదు ర్కొంటూ నెల నెల కొంత చెల్లించే వెసులుబాటును కోరుకొని చెల్లెస్తున్నట్లు సమాచారం.

**ఏరులా గొలుసు దుకాణాలు** నియెజక వర్గంలో ని 5 మండల్లాలోని గ్రామాల్లో బెల్ట్ దుకాణాల మద్యం ఏరుల కొనసాగుతున్నది. ప్రతి గ్రామంలో కిరాణాషాప్, బజ్జిలకోట్టు తోపాటు నాయకుల అనుచరులు మధ్యాన్ని ఏరుల పారిస్తున్నారు. ఈ దుకాణాలు తెల్లవారు జామునుండి అర్ధ రాత్రి వరకు కొనసాగుతున్నాయి.

**సామాన్యున్ని దోపిడీ చేస్తున్న బెల్టు దుకాణాలు** మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి తీసుకు వస్తున్న మద్యం బాటిళ్లపై విక్రయదారులు అధికంగా వసూలు చేస్తూ అలవాటు పడిన సామాన్యుని దోపిడీ చేస్తున్నారు పొద్దునంత కష్టం చేసి సాయంత్రం మద్యం తీసుకునే అలవాటున్న పేదలను ఈ బెల్ట్ దుకాణదారులు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వము చీప్ లిక్కర్ను 99 రూపాయలకే విక్రయిస్తుండగా మద్యం షాపుల నుంచి తెచ్చుకున్న గొలుసు దుకాణదారులు చీప్ లిక్కర్ను 130 నుండి 150 రూపాయలకు విక్రయిస్తూ సామాన్యుడిని దోపిడీ చేస్తున్నారు. బీరు బాటిల్ పై 50, విస్కీ బ్రాందీ బాటిల్లపై 100, 150 రూపాయలు నుండి వసూలు చేస్తున్నట్లు సమాచారం

**గొలుసు దుకాణాలపై దాడులు చేయని అధికారులు** గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. గ్రామంలో విక్రయిస్తున్న మద్యం వ్యాపారులు మండలాల్లోని ఏ షాపులో తెచ్చుకోవాలో అనే విషయాన్ని ముందే షాపు యజమాని నిర?యిస్తుండడంతో అధికారులు బెల్ట్ దుకాణాల వైపు వెళ్లడం మానేశారు . ఈ బెల్ట్ దుకాణాల నుండి ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి నెల కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.

# పాత లెక్కలు తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి

**పేద ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులకు**
**బిల్లుల తో సహా పైసా పైసా లెక్క చెప్పాలి**
**అహ్మద్ గుడా రెండు పడకల లబ్ధిదారులు**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నంది పత్రిక 04:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అహ్మద్ గూడ రెండు పడకల లబ్ధిదారులు గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందరరేగా కొంతమంది మహిళలు మాట్లాడుతూ రెసిడెన్సి వెలేరే అసోసియేషన్ ఎలక్షన్ల పేరిట అధికారులు హడావిడి చేయటం పై అభ్యంతరం తెలిపారు. గత సంవత్సరం కాలం నుండి 41 బ్లాక్ లలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కమిటీల ద్వారా దాదాపు ఒక్కొక్క బ్లాక్లో ఆరు లక్షల నుండి 8 లక్షల రూపాయలు మెయింటెనెన్స్ పేరిట వసూలు చేసి సదరు డబ్బులకు అన్ని బ్లాక్ లలో లెక్కలు అప్పజెప్పి , ఆయా బ్లాకుల్లో లెక్కలు సరిగా ఉన్నాయని ఎన్వోసీ తీసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు నూతనంగా








జరగబోయే ఎలక్షన్లలో పాల్గొనాలని హెచ్చరించారు. అంతేగాని పాత లెక్కలు తేల్చకుండా ఎలక్షన్స్ కి పోవడం సరికాదని, అధికారులు ఒకటికి రెండుసార్లు సదరు విషయంపై ఆలోచన చేసి ఎలక్షన్లను వాయిదా వేయాలని కోరారు. లబ్ధిదారులు నర్సింగ్, సందీప్, పెంటన్న, రాజు, కుమార్ ,మాట్లాడుతూ ఇటీవల జిల్లా కలెక్టర్ రెండు పడకల హౌసింగ్ ను సందర్శించినప్పుడు 16 అంశాలను లబ్ధిదారులు ప్రతిపాదించినప్పుడు వాటిల్లో ఏది నెరవేర్చకుండా కేవలం రెసిడెన్షియల్ వెలేరే అసోసియేషన్ ఎలక్షన్లు ఒక్కటే పరిగినిలోకి తీసుకోవడం ఏందని ప్రశ్నించారు. కొన్ని బ్లాక్లలో సెల్లార్ లోకి నీళ్లు చేరి లిఫ్ట్ పనిచేయడం లేదని, తొమ్మిదవ అంతస్తుల్లో పగుళ్ళ ఏర్పడి ఫ్లాట్ లోని సామాన్లన్నీ పాడైపోతున్నాయని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇన్ని సమస్యలు తీర్చకుండా, గతంలో వసూలు చేసిన డబ్బులకు లెక్కలు తేల్చకుండా ఎలక్షన్లో ఏంటని, ఇలాంటి ఎలక్షన్లు జరిగితే ప్రజలకు ఏ మొరుగుతుందని అన్నారు.

# బనగానపల్లె, కోవెలకుంట్లలో మద్యం బార్ దుకాణాలకు అనుమతి లేదు... పర్మిట్ రూములకే అనుమతి

**బనగానపల్లె సెప్టెంబర్ 4 నంది పత్రిక** బనగానపల్లె, కోవెలకుంట్ల లో గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన మద్యం బార్ షాప్ లకు ప్రస్తుతం అనుమతి లేకుండా పోయింది. కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాలు మేజర్ పంచాయితీ లు మాత్రమే నని అధికారులు తేల్చడంతో ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన బార్ పాలసీ విధానంలో ఈ ప్రాంతాలు లేకుండపోయాయి దింతో ప్రస్తుతం నడుస్తున్న వైన్ షాప్ ల వద్ద పర్మిట్ రూంలకే ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈ పర్మిట్ రూములకు మద్యం దుకాణదారులు అదనంగా 7నుండి 7.30 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిభందన విధించింది. దింతో మద్యం దుకాణాల యజమానులు సొమ్ములు చెల్లెంచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నియెజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న 24 షాపుల్లో పర్మిట్ రూములు నడుస్తన్నాయి. అయితే పర్మిట్ రూమ్ అనుమతికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో దుకాణదార్లు ఇబ్బందులు ఎదుర్కొంటూ నెల నెల కొంత చెల్లించే వెసులుబాటును కోరుకొని చెల్లెస్తున్నట్లు సమాచారం.

**ఏరులా గొలుసు దుకాణాలు** నియెజక వర్గంలో ని 5 మండల్లాలోని గ్రామాల్లో బెల్ట్ దుకాణాల మద్యం ఏరుల కొనసాగుతున్నది. ప్రతి గ్రామంలో కిరాణాషాప్, బజ్జిలకోట్టు తోపాటు నాయకుల అనుచరులు మధ్యాన్ని ఏరుల పారిస్తున్నారు. ఈ దుకాణాలు తెల్లవారు జామునుండి అర్ధ రాత్రి వరకు కొనసాగుతున్నాయి.

**సామాన్యున్ని దోపిడీ చేస్తున్న బెల్టు దుకాణాలు** మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి తీసుకు వస్తున్న మద్యం బాటిళ్లపై విక్రయదారులు అధికంగా వసూలు చేస్తూ అలవాటు పడిన సామాన్యుని దోపిడీ చేస్తున్నారు పొద్దునంత కష్టం చేసి సాయంత్రం మద్యం తీసుకునే అలవాటున్న పేదలను ఈ బెల్ట్ దుకాణదారులు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వము చీప్ లిక్కర్ను 99 రూపాయలకే విక్రయిస్తుండగా మద్యం షాపుల నుంచి తెచ్చుకున్న గొలుసు దుకాణదారులు చీప్ లిక్కర్ను 130 నుండి 150 రూపాయలకు విక్రయిస్తూ సామాన్యుడిని దోపిడీ చేస్తున్నారు. బీరు బాటిల్ పై 50, విస్కీ బ్రాందీ బాటిల్లపై 100, 150 రూపాయలు నుండి వసూలు చేస్తున్నట్లు సమాచారం

**గొలుసు దుకాణాలపై దాడులు చేయని అధికారులు** గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. గ్రామంలో విక్రయిస్తున్న మద్యం వ్యాపారులు మండలాల్లోని ఏ షాపులో తెచ్చుకోవాలో అనే విషయాన్ని ముందే షాపు యజమాని నిర?యిస్తుండడంతో అధికారులు బెల్ట్ దుకాణాల వైపు వెళ్లడం మానేశారు . ఈ బెల్ట్ దుకాణాల నుండి ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి నెల కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.

# పదోన్నతులు పొందిన వారికి జిల్లాకు కేటాయింపు

## ఎస్! నేనంటే నేనే!

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 4 :** ఎస్ నేనంటే నేనే! బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టు నాకంటే నాకేనంటూ అధికారులు పోటీలు పడుతున్నారు. నంద్యాల జిల్లాలో ఈఓఆర్డిలు ఏవోలు పనిచేస్తున్న వారికి ఎంపీడీవో లుగా పదోన్నతులు పొందే విషయంపై పలువురిని గురువారం రాత్రి జిల్లాకు కేటాయించారు. బండి ఆత్మకూరులో ఈఓఆర్డిగా ఉన్న రామకృష?వేణికి, మహానంది మండలంలో ఈ ఓ ఆర్ డి గా పనిచేస్తున్న నాగేంద్రకు, పాములపాడు మండలంలో ఏవో గా పని చేస్తున్న గాయత్రి కి, బేతంచర్ల లో పనిచేస్తున్న దస్తగిరి బాబుకు, పదోన్నతులు కల్పించే విషయంపై నంద్యాల జిల్లాకు కేటాయించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టుల నియామక విషయంలో వీరంతా తమ పలుకుబడులను ఉపయోగించి ఎంపీడీవో పోస్టులను పొందేందుకు రాజకీయ ప్రయత్నాలను చేసుకుంటూ ఉన్నారు. చాలామంది ఈ ఓ ఆర్ డి లు ఏవోలు బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టును పొందేందుకు ఉ వీళ్లూరుతున్నారు. నంద్యాల జిల్లాకు కేటాయించే విషయంలో ఇప్పటికే రాజకీయ నాయకులు మంత్రుల నుండి సిఫారసు లేఖలు తెచ్చుకొని, బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టు నాకంటే నాకంటూ చెప్పుకుంటున్నారు. నలుగురిలో ఒకరు సొంత రెవెన్యూ డివిజన్లో పనిచేస్తున్న కారణంగా బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టు దక్కకపోవచ్చు అని పలువురు భావిస్తూ చర్చించుకుంటున్నారు

# బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ని పరిశీలించిన కేఆర్ ఎంబి చైర్మన్



**పాములపాడు సెప్టెంబర్ 4 ( నంది పత్రిక)** పాములపాడు మండలం భాంచర్ల గ్రామ సమీపంలో గల బాణీకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ని కృషా? రివర్ మేనేజ్మెంట్ బోడి చైర్మన్ బీపీ పాండే సభ్యుడు జాంటెడ్ ఇవాళ పరిశీలించారు కేఆర్బి చైర్మన్గా నియమితులైన తర్వాత తొలిసారి కర్నూలు ఉమ్మడి జిల్లాలో గల జలాశయాలు పరిశీలించినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు రెగ్యులేటర్ నుండి నీటి విడుదల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు వారి వెంట ఏసీ ప్రతాప్ ఈ నాగేంద్ర డి ఈ నగేష్ రామిరెడ్డి ఏఈ దేవేందర్ ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# దళితుల భూమిని దళితులకు చెందేల చర్యలు తీసుకోవాలి- లింగాల నాగరాజ్



**పాములపాడు సెప్టెంబర్ 4 (నంది పత్రిక)-:** పాములపాడు మండలం ఏం పెంట గ్రామానికి చెందిన దళితుల భూమిని దళితులకు చెందే విధంగా చర్యలు చేపట్టాలి లింగల స్వాములు అన్నారు ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో గారికి వినతి పత్రం సమర్పిస్తూ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు గ్రామస్తులు ఆనందరావు సామేలు యువరరాజు ప్రసాదు మాట్లాడుతూ ఏం పెంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన స్థలాల గురించి గతంలో చాలాసార్లు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది కానీ మొదట 1979లో గవర్నమెంట్ వారు ఎస్సీ దళితులకు ఇళ్లస్థలాలకు కొంత భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది అందులో దళితులకు 52 సెంట్లు ఇండ్ల స్థలాల కింద మిగిలి ఉన్నది అటువంటి భూమిని అదే గ్రామానికి చెందిన గంట స్వామి రెడ్డి అనే భూస్వామి అదర్ ఖాతా నంబరు వేసి దొంగ రిజిస్టర్ చేయించుకున్నాడు ఆ రోజుకు ఎస్సీ హరిజనవాడ గ్రామకంఠం కింద ఉన్నసర్వే నెంబర్ 322 సీలో ఉన్న 52 సెట్ల భూమిని జాయింట్ కలెక్టర్ ద్వారా అధికారుల బలంతో రద్దు చేయించి మిగులు భూమి కింద కనపరిచినారు కనుక సర్వే నంబర్ 321/.సి 322.ఆ 324. సి 322/సి 12.16 సెంట్లు భూమిని జిల్లా సర్వే ద్వారా సర్వే చేయించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో అవకతవకలకు పాల్పడిన అధికారులపై లోకయుక్త మానవ హక్కుల కమిషన్కు వెళ్తామని వారు హెచ్చరించారు

# టార్పాలిన్ పట్టలను పంపిణీచేసిన ఎండిఓ నూర్జహాన్




**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 నంది పత్రిక** ప్రస్తుత వర్షాకాల సీజన్లో రైతన్నలకు ధాన్యం ఆరబోసు కునేందుకు టార్పల్లిన్ పట్టలు ఉపయోగకరంగా ఉంటాయని ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు గురువారం బాచేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పట్టల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అహోబిలం శ్రీనివాస సేవా సంస్థ ఆధ్వర్యంలో బాచేపల్లి, బాచేపల్లితాండ, ఆర్ కృషా?పురం, అహోబిలం కొండంపల్లె, గ్రామాల కు చెందిన 175 మంది రైతులకు టార్పాలిన్ పట్టలను అహోబిలం శ్రీనివాస సేవ సంస్థ నిర్వాహకులతో కలిసి ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డిల తో కలిసి ఎంపీడీవో నూర్జహాన్ రైతు సోదరులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క పట్టా 4500 అయితే దానిని కేవలం 1650 రూపాయలకె 175మంది రైతు సోదరుల కు పంపిణీ చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు రైతు సోదరులఅభివృద్ధి ధ్యేయంగా అహోబిలం శ్రీనివాస్ సేవా సంస్థ తమ ఉదార స్వభావాన్ని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ అగస్టిన్ రాజ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ క్యాంబెల్ హాస్పిటల్ సస్యశ్యామలం

**మునుపెన్నడు లేని విధంగా సుందరవదనంగా తీర్చిదిద్దిన డాక్టర్**
**మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాయిలో 150 మంది సిబ్బంది**
**గతంలో లేని విధంగా 12 మంది డాక్టర్లు తో సేవలు**

**జమ్మలమడుగు సెప్టెంబర్ 04(నంది పత్రిక)** మంచితనానికి మారుపేరుగా పిలుచుకొనే సీఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి .ఏ.అగస్టిన్ రాజ్ జమ్మలమడుగు ప్రాంత ప్రజలందరికీ సుపరిచితుడే, ఈయనకు సౌమ్యుడిగా, ఎవరిని నొప్పించకుండా హాస్పిటల్ లో ఉండే సిబ్బందిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారనే ముద్ర ఈయనపై ఉంది. అసంతృత్తులు గాని, వర్గ విభేదాలు కానీ రాకుండా చూడటంలో ఈయన కీలకపాత్ర పోషిస్తున్నారు. సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ రాయలసీమలోనే ప్రథమంగా 120 సంవత్సరాలకు పైబడి నుంచి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన సిఎస్ఐ కామెల్ హాస్పిటల్ కి చెందింది. ఈ ఆసుపత్రి అత్యవసర సమయాలలో ముందుగా గుర్తొచ్చే ఆసుపత్రి క్యాండిల్ హాస్పిటల్ మాత్రమే అని చెప్పడంలో సందేహం లేదు. దానికి కారణం డాక్టర్ జి ఏ అగస్టిన్ రాజ్ అని ప్రజలు అనుకుంటున్నారు. ఈయన ఏ సమయంలో అయినా ఏ వైద్యానికైనా అన్ని విధాలుగా ప్రజలకు సహకరిస్తూ వైద్యం కోసం వచ్చే రోగులతో ప్రేమగా పలకరిస్తూ ,నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ అగస్టిన్ రాజ్ ఎన్నో సందరాలేలో తెలియజేస్తూ ఉంటారు.

**డాక్టర్ అగస్టిన్ రాజ్ 2018 ఆగస్టు 15న ప్రమాణస్వీకారం** డాక్టర్ అగస్టిన్ రాజ్ 2018 ఆగస్టు 15న సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అక్కడనుండి ఆయన వెను తిరగలేదు. క్యాంబెల్ హాస్పిటల్ ను అభివృద్ధి పథంలో నడిపి, రాయలసీమ స్థాయిలో క్యాంబెల్ హాస్పిటల్ ను ప్రజలలో చెరిగిపోని ముద్ర వేశారు. గతంలో లేని విధంగా 12 మంది డాక్టర్లు,150 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని హాస్పిటల్ ను ముందుకు సాగిస్తున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్పొరేట్ స్థాయిలో 100 పడకలతో అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు సేవ చేస్తున్నారు. ఒకప్పుడు క్యాంబెల్ హాస్పిటల్ కాంపౌండ్ లోపల ముళ్ళ పొదలతో నిండి ఉండేది. ఈయన సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి కాంపౌండ్ లోపల ముళ్ళ పొదలు లేకుండా క్యాంబెల్ హాస్పిటల్ ఆవరణంలో పరిశుభ్రతను ఏర్పాటు చేశారు. అలాగే హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ ,ఈ హెచ్ ఎస్ ప్రజలకు అందుబాటులో ఉంచి, పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం పొందే విధంగా చేస్తున్నారు.

**ఉచిత మెగా వైద్య శిబిరంతో మరింత ముందడుగు** జమ్మలమడుగు ప్రాంత ప్రజలకు క్యాంబెల్ హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఒక్క నెల మొత్తం ఉచితంగా చూపించుకునే అవకాశం కల్పించినారు. అలాగే షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితముగా టోకెన్, షుగర్ మందులపై 25% డిస్కౌంట్ ఇచ్చి పేద మధ్యతరగతి కుటుంబాలకు వెసులుబాటు కల్పించారు. జమ్మలమడుగు ప్రాంత ప్రజలలో పేదలకు తక్కువ ధరలకు వైద్యం అందించడంలో క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, రోజు రోజుకు హాస్పిటల్ అభివృద్ధి చేస్తూ, హాస్పిటల్కు సరిపడా కార్మికులను తీసుకుంటూ మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారని జమ్మలమడుగు ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజ్ క్యాంబెల్ హాస్పిటల్ లో ఎక్కువ కాలం ఉంటే హాస్పిటల్ అభివృద్ధి ఇంకా ఇంకా ముందుకెళ్తుందని మనమందరం ఆశిద్దాం..









# జిల్లాలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకూడదు






**-జిల్లాలో యూరియా సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):ప్రస్తుత వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ పనులను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పిఎం ట్యాంకులు %ఐ% గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత %ఐ% ధర నిర?యం, పిఎం కుసుమ్, %జడి+% మొక్కలు, సోర/వవన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సమస్యలు, స్వర్ణాంధ్ర అవార్డులు, తదితర అంశాలపై వీడియో సమావేశం నిర్వహించారు.నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు మలేరియా డెంగు, వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. జేతంచర్లలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధచూపి ఆ ప్రాంత ప్రజలు అంటు వ్యాధులకు గురి కాకుండా చూడాలన్నారు. జిల్లాలో యూరియా సమస్య పై ఎక్కడ కూడా వ్యతిరేక వార్తలు రాకూడదని ఎక్కడైనా వ్యతిరేక వార్తలు వచ్చినట్లయితే వెంటనే స్పందించి సమస్య పరిష్కరించి డి పి ఆర్ ఓ ద్వారా ఖండన ఇవ్వాలన్నారు. నంద్యాల జిల్లాకు అవసరానికి మించి యూరియా అందుబాటులో ఉందని రైతులు అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. యూరియాను అక్రమంగా తరలించిన అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు యూరియా సరఫరా, పంపిణీపై ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే, నంద్యాల కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08514-293903 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ గణేష్ శోభాయాత్ర వేడుకలు



అమరావుతం నంది పత్రిక న్యూస్ సెప్టెంబర్ 04: మండల పరిధిలోని హేమావతి దిగువ ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ తరపున ఘనంగా గణేష్ శోభాయాత్ర వేడుకలు నిర్వహించినట్లు, అంబేద్కర్ యూత్ యువకులు తెలిపారు. గణేశ శోభాయాత్ర వేడుకలు మహిళలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్ర వేడుకలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు యువకులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ శోభాయాత్రను ఘనంగా నిర్వహించినట్లు అంబేద్కర్ యూత్ యువకులు తెలిపారు. గణేశ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శోభాయాత్ర కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర సందర్భంగా స్వామివారి ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. శుభ యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎఎస్ఐ రామాంజనేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



# 7 న చంద్రగ్రహణం...!!

**మేష రాశి వారికి ధనలాభం**

**సింహ, కన్యా రాశి వారికి కష్టాలు**

**కుంభ రాశి వారు గ్రహణాన్ని చూడకూడదు**

మైలవరం సెప్టెంబర్ 4 నంది పత్రిక సంపూర్ణ చంద్రగ్రహణం ఈ నెల 7వ తేదీ భాద్రపదశుక్లపూర?మ ఆదివారం సంభవిస్తుంది. రాహుగ్రస్త సంపూర?చంద్రగ్రహణం. ఈగ్రహణం భారతదేశమంతటా కన్పించును. స్పర్శకాలము రాత్రి 9.49గంటలకు ఉన్మీలన కాలము రాత్రి 10.59గంటలకు, మధ్యకాలము రాత్రి 11.41గంటలకు నిమీలనకాలము రాత్రి 12.22 గంటలకు మోక్షకాలము రాత్రి 1.29 గంటలకు గ్రహణపుణ్యకాలము 3 గంటల 39 నిముషములు.

**బింబదర్శనకాలము 1 గంట 23 నిముషములు** ఉత్తరగోళం, అపసవ్యగ్రహణం, రాహుగ్రస్తం, పింగళవర?ం, తూర్పు ఈశాన్యంగాద నక్షత్రంలో స్పర్శయు, తూర్పు ఆగ్నేయములోనిమీలనము, దక్షిణ నైఋతీతిలో ఉన్మీలనము. పశ్చిమ నైఋతీతి పశ్చిమాసన్నమున ముగింపు కలుగును. ఈ గ్రహణం శతభిషలు, 4 పాదవైన నక్షత్రం, పూర్వాభాద్ర నక్షత్రములందు సంభవించుట వలన శతభిషం,బాల ఎత్తు పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు, కుంభరాశివారు ఈగ్రహణం చూడకూడదు. నిత్యభోజన ప్రత్యాబ్దిక నిర?యము పూర?మకు సంబంధించిన ఆబ్దికం 7వ తేదీ మధ్యాహ్నం 1.30గంటల లోపు నిర్వర్తించవలెను. ఈరోజు రాత్రి భోజనం చేయరాదు. యధావిధిగా ప్రశాంతంగా నిద్రపోవలెను.

**గర్భిణీ స్త్రీలు :** యధావిధిగా ప్రశాంతంగా నిద్రపోవలెను.

**దేవాలయములు :** ఏ ఆగమశాస్త్ర గ్రంథములందు దేవాలయములు మూసి యాగకాలు వేయాలని చెప్పలేదు. కాని ఆచారంగా సంప్రదాయంగా వస్తున్నందున మూసి వేస్తున్నారు. గాన నివేదన అనంతరం మూసివేసి మరునాడు ఉదయం యధావిధిగా దేవాలయములు తెరువవలెను.

**12 రాశుల వారికి గ్రహణ ఫలములు :** మేషం వారికి ధనలాభం. వృషభం వారికి వ్యథ. మిథునం వారికి చింత, కర్కాటకంవారికి సౌఖ్యం. సింహం కన్య రాశుల వారికి కష్టాలు. వృశ్చికం వారికి సౌఖ్యం. ధనుస్సు వారికి లాభం.మకరం వారికి వ్యయం. కుంభం వారికి ఘాతం. మీనం వారికి హానికరమైన ఫలాలు ఉంటాయి. వ్యక్తిగత జాతకం ప్రకారం నడుస్తున్న దశా కాల ఫలాలను దీనికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి... ఈ సమయంలో చేసే ధ్యానం ద్వారా అత్యంత ఆరోగ్య ప్రయోజనం ఉంటుంది కాబట్టి ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకోవాలి. దైవ సంబంధమైన స్తోత్రాలను పఠించినా సంకల్పం సిద్ధిస్తుంది



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):ముఖ్యమంత్రి సహాయ నిధి పేద రోగులకు ఎంతో మేలుచేస్తుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డకు చెందిన ముక్కమల్ల తులశమ్మ అను భాధితురాలికి రూ. 3,6252 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి భాధితురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## ఫిరోజ్ పుట్టినరోజు కు రక్తదానం చేసిన షేక్ వహీదా




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ): రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకల్లో రక్తదానం చేయడం మగవారిని చూశాం.తెలుగుదేశం యువనాయకుడు ఎన్.ఎం.డి.ఫిరోజ్ పుట్టినరోజు వేడుకల్లో తెలుగుదేశం వీర మహిళ షేక్ వహీదా రక్తదానం చేసి ఔరా అనిపించుకుంది.గతంలో తల్లి వద్ద పుట్టినరోజు వేడుకలు చేసినే ఫోటోలు ఇచ్చి తల్లిని గుర్తుచేసే ఫోటో ఇవ్వడం తో ఫిరోజ్ కళ్లలో ఆనందభాష్పాలు రాల్చారు.అభిమానంతో వహీదా రక్తదానం చేయడంతో ఆమెకు సర్టిఫికెట్ అందించారు.రక్తదానం లో మహిళలు కూడా ఇవ్వవచ్చని సందేశం చేయడం విశేషం.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 04(నంది పత్రిక) లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (04.09.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించ బడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్?, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరీతీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో న ృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.న ృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, న ృసింహసరస్వతీస్వామి అద ృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే న ృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, క ృష్ణ?నదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అద ృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.



## శ్రీ గణేష్ నవరాత్రుల సందర్భంగా 9వ రోజు అన్న ప్రసాద కార్యక్రమాలు. తరలివచ్చిన భక్తజనం.





ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 ( నంది పత్రిక ) ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాలలో శ్రీ గణపతి నవరాత్రుల సందర్భంగా, 9వ రోజు ఉత్సవ మండపాల వద్ద ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తజన సందోహం స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించ చేందుకు, తండోపతండాలుగా, తరలివచ్చారు. వెంకటాపురం మండల కేంద్రంలోని రజక బజార్, మరియు గిరిజన సహకార సంస్థ జి. సి. సి వద్ద నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.



కేసముద్రం, సెప్టెంబర్ 04(నంది పత్రిక): భారత రెండవ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష్?న్ జయంతిని పురస్కరించుకుని విద్యారంగంలో ఉపాధ్యాయులు చేసే నిస్వార్థ సేవలు, అంకితభావాన్ని గౌరవించుకోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష్ణన్ జయంతి సందర్భంగా కేసముద్రం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల అంకితభావం, క ృషికి కృతజ్ఞతలు తెలియజేయడమే గురుపూజోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని, ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ, విద్యార్థులకు జ్ఞానాన్ని పంచే గురువుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి అదుతీయమైన క ృషికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అమూల్యమైనది. వారు అందించే మార్గ దర్శకత్వం, బోధన, ప్రోత్సాహం విద్యార్థుల భవిష్యత్తును రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉపాధ్యాయుల జీవితాలను విద్యార్థుల అభివ ృద్ధికి అంకితం చేస్తారు. వారి అదుతీయమైన క ృషిని స్మరించుకుంటూ, వారి పట్ల హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బందెల రాజు, కోట కనకయ్య, బందారు నరేందర్, కె చంద్రశేఖర్, వి.రాజశేఖర్, మరియు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గోపాల శ్రీధర్, బీరం జనార్దన్ రెడ్డి, కీర్తి నాగయ్య, భద్రు నాయక్, గుండు సురేందర్, నరసింహా రాజు, భూక్య శ్రీను, వోమ సంతోష్, మండల రాజు, కె.శ్రీశైలం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# నేడు ఐపీఎస్ ఉమేష్ చంద్ర వర్ధంతి

## నంది పత్రిక ప్రత్యేక కథనం



భీమవరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 5 నంది పత్రిక ఉమేశ్ చంద్ర ఐపీఎస్. ఒకప్పుడు అసాంఘిక శక్తుల గుండెల్లో ల్యాండ్‌మైన్. ఈ తరానికి ఉమేశ్ చంద్ర ఎవరో తెలియకపోవచ్చు. ఈరోజు ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ వారి గురించి ఈ తరానికి తెలియజేయాలని %ూ×వీ×% సోషల్ మీడియా చిన్ని ప్రయత్నం. ఉమేష్ చంద్ర ఐపిఎస్ అధికారి గురించి చెప్పమంటే డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ ఆఫీసర్లు కథలు కథలుగా చెబుతుంటారు. ఉమేశ్ చంద్ర అనుభవం ఈతరం కొత్తగా పోలీస్ డిపార్ట్మెంట్లోకి వస్తున్న యువ పోలీసులకు పాఠాలు. ఉమేశ్ చంద్ర కెరీర్ కాబోయే పోలీసులకు సిలబస్. అసలు ఎవరా ఉమేశ్ చంద్ర? ఆయన గురించి ఇప్పుడు ఎందుకు చెప్పుకోవాలి? ఆయన డిపార్ట్‌మెంట్‌కు చేసిన సేవలేంటీ? ఆయన జీవితం అలా ముగియడానికి కారణమేంటీ? 1966 మార్చి 19న గుంటూరులో జన్మించారు. బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం, నిజాం కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ చదివారు. మ్యాథ్స్, ఎకనమిక్స్‌లో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. సివిల్స్ రాసి ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ముస్సోరీలో, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ తర్వాత వరంగల్ రూరల్ ఏఎస్పీగా తొలి పోస్టింగ్ వచ్చింది. 1991-92 మధ్య వరంగల్‌లో పనిచేశారు. అప్పుడు తెలంగాణలో నక్సలిజం ప్రభావం ఎక్కువ. యువత నక్సలిజంవైపు ఆకర్షితులవుతున్నట్టు ఉమేశ్ చంద్రకు తెలిసింది. నక్సలిజాన్ని అంతం చేసేందుకు 'జన జాగ ృతి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐపీఎస్‌గా డ్యూటీలో అడుగుపెట్టిన ఆయన మొదటి రోజే నక్సలైట్ల శత్రువు అయ్యారు.1992 అక్టోబర్‌లో పులివెందుల ఏఎస్పీగా బదిలీ చేశారు.కడప జిల్లాలో డ్యూటీ చేయడం అంటే రోజూ ఫ్యాక్షనిజంతో యుద్ధం చేయడమే.వరంగల్‌లో నక్సలైట్లకు చుక్కలు చూపించిన ఆయన కడపలో ఫ్యాక్షనిస్టులనూ వదల్లేదు. అక్కడ పనిచేసింది కొంతకాలమే అయినా ఫ్యాక్షనిస్టుల గుండెల్లో నిద్రపోయారు. అప్పుడే యువ ఐపీఎస్ ఉమేశ్ చంద్ర పేరు డిపార్ట్‌మెంట్‌లో మార్మోగింది. చోటా మోటా రౌడీల నుంచి బడాబడా ఫ్యాక్షనిస్టుల వరకు ఉమేశ్ చంద్ర పేరు వింటే హడలిపోయారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డిని అరెస్ట్ చేయడం అప్పట్లో సంచలనం స ృష్టించింది. కడపలో పనిచేసిన సమయంలో ఇలాంటి ఉదాహరణలెన్నో. ఆ దూకుడే ఆయనకు 'కడప పులి' అని పేరు తీసుకొచ్చింది. పులివెందులలో ఫ్యాక్షనిస్టుల గుండెల్లో నిద్రపోయిన ఉమేశ్ చంద్ర%ా% ఆ తర్వాత మళ్లీ వరంగల్ ఓఎస్డీగా బదిలీ అయ్యారు. అంతకుముందే నక్సలైట్ల పై విరుచుకుపడ్డ ఉమేశ్ చంద్ర. ఈసారి దూకుడు మరింత పెంచారు. ఇప్పుడు పోలీస్ డిపార్ట్‌మెంట్ అనుసరిస్తున్న 'ఫ్రెండ్లీ పోలీసింగ్' మంత్రాన్ని ఆయన అప్పుడే అమలు చేసి చూపించారు ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.వాటికి పరిష్కారాలు తెలిపేవారు. నక్సలైట్లను కలిసే అలవాటున్న జనం మెల్లిమెల్లిగా పోలీసులకు దగ్గరయ్యారు. దీంతో నక్సలైట్ల చుట్టూ ఉచ్చు బిగిసింది. చాలామంది నక్సలైట్లు జైలుపాలయ్యారు. ఇప్పుడంటే టెక్నాలజీ పెరిగిపోయింది. డిపార్ట్‌మెంట్ కూడా టెక్నాలజీ సాయంతో అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తోంది. కానీ ఉమేశ్ చంద్ర పనిచేసిన కాలంలో టెక్నాలజీ పెద్దగా లేదు. అయినా ఆ సమయంలో తను ఏర్పాటు చేసిన నెట్‌వర్క్ నక్సలైట్లను ఉక్కిరిబిక్కిరి చేసింది. వరంగల్ ఓఎస్డీ తర్వాత ఉమేశ్ చంద్ర మరోసారి కడపకు బదిలీ అయ్యారు. ఈసారి జిల్లా ఎస్పీ హోదాలో వెళ్లారు. ఏఎస్పీగా ఉన్నప్పుడే ఫ్యాక్షనిస్టులకు నిద్రలేకుండా చేసిన ఉమేశ్ చంద్ర. ఎస్పీగా వెళ్లి అంతే కఠినంగా ఉన్నారు. రెండేళ్లు కడపలో ఎస్పీగా పనిచేసి 1997లో కరీంనగర్ జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన బదిలీ ఆపాలంటూ కడప ప్రజలు ధర్నాలు చేశారు. ఉమేశ్ చంద్ర పోలీసాఫీసర్‌గా ఉన్నప్పుడే అక్కడి జనం స్వేఛ్ఛ అంటే ఏంటో చూడగలిగారు. ఫ్యాక్షనిస్టులకు వ్యతిరేకంగా, నిర్భయంగా ఫిర్యాదులు చేయడం మొదలుపెట్టారు అందుకే ఆయన బదిలీ అవుతున్నారంటే తట్టుకోలేకపోయారు. అక్కడ్నుంచి ఉమేశ్ చంద్ర బదిలీ అయిన కరీంనగర్ కూడా నక్సల్ ప్రభావిత ప్రాంతమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు మర్చిపోలేని రోజు. హైదరాబాద్ ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఐపీఎస్ ఉమేశ్ చంద్రను నలుగురు నక్సలైట్లు దారుణంగా కాల్చారు. ఓవైపు బుల్లెట్ల గాయాలు విలవిల్లాడేలా చేస్తున్నా ఉమేశ్ చంద్ర మాత్రం తన విధిని మరవలేదు. గాయాలతోనే కారులోంచి దిగి నక్సలైట్లను తరిమారు. ఉమేశ్ చంద్ర చేతిలో తుపాకీలేకపోవడంతోఎదురుతిరగలేకపోయారు



నక్సలైట్లు మళ్లీ కాల్పులు జరపడంతో ఉమేశ్ చంద్ర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఉమేశ్ చంద్ర కన్నుమూసిన ఎస్సార్‌నగర్ చౌరస్తాలోనే 2000 సెప్టెంబర్ 4న ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఏ నక్సలిజాన్నైతే ఉమేశ్ చంద్ర రూపుమాపాలనుకున్నారో. ఆ నక్సలైట్లే ఆయన్ను బలితీసుకోవడం డిపార్ట్‌మెంట్‌కు పెద్ద దెబ్బ. కానీ ఆయన చేసిన త్యాగం పోలీస్ డిపార్ట్‌మెంట్ చరిత్రలో ఓ అధ్యాయం. అందుకే ఉమేశ్ చంద్ర చనిపోయి ఏళ్లు గడచినా ఆయన త్యాగాన్ని ఇప్పటికీ డిపార్ట్‌మెంట్ గుర్తుచేస్తూ ఉంటుంది. తెలంగాణలో నక్సలిజమైనా, రాయలసీమలో ఫ్యాక్షనిజం, రౌడీయిజం అయినా ఉమేశ్ చంద్ర డీల్ చేసిన తీరు ఈ తరం పోలీసులకు పాఠ్యాంశాలు. కనిపించే మూడు సింహాలు చట్టానికి న్యాయానికి ధర్మానికి సంకేతాలు అయితే కనిపించని నాలుగో సింహం పోలీస్ లాంటి డైలాగులు ఖాకీ చొక్కా హీరోయిజాన్ని సినిమా తెర పండించిన సీన్లు చాలానే చూశాం కానీ ఉమేశ్ చంద్ర కెరీర్‌లో అలాంటి ఉదాహరణలెన్నో ఉన్నాయి ఇప్పటికీ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ పోలీస్ ఆఫీసర్లు కథలుకథలుగా చెబుతుంటారు. యువ పోలీసులకు పాఠాలుగా బోధిస్తుంటారు. అంత స్ట్రిక్ట్ పోలీస్ ఆఫీసర్ కాబట్టే ఉమేశ్ చంద్ర అంటే అభిమానించేవారి సంఖ్య పెరిగిపోయింది. ఆ అభిమానం ఎంతవరకు వెళ్లిందంటే ఉమేశ్ చంద్రను కీర్తిస్తూ ఏకంగా పాటలు రాశారు పాడారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, అంకితభావం లాంటి పదాలకు పర్యాయ పదం ఉమేశ్ చంద్ర అని కీర్తిస్తుంటారు. సినిమాల్లో పోలీస్ పాత్రలో కనిపించే హీరోయిజం ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తుంటాయి కానీ అవి కేవలం సినిమాల కోసం రాసుకున్న సీన్లు. అలాంటివి నిజజీవితంలో చూడాలంటే ఉమేశ్ చంద్రలాంటి ఐపీఎస్‌ల జీవిత చరిత్రలు తెలుసుకోవాలి.

## భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష్ణన్ జన్మదిన వేడుకలు.



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 ( నంది పత్రిక) ములుగు జిల్లా మండల కేంద్రంలోని వాజేడు నాగారం ఉన్నత పాఠశాలలో, భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాక ృష?న్(సెప్టెంబర్5) జన్మ దినోత్సవాన్నిపురస్కరించుకొని ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు జ్యోతి ప్రజ్వలన చేసి, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక ృష?న్ చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాక ృష?న్ విద్యారంగానికి,భారత జాతికి చేసిన సేవలనుకొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులను పూలమాలలతో, బొకేలతో దుశ్శాలువాలతో సన్మానించి, భక్తి ప్రపత్తులను చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్,చల్లగురుగుల మల్లయ్య,వెంకట రమణ,రంగుఆనంద్,నూనావత్ శ్రీకాంత్,కంచు తెల్లం రాజ్యలక్ష్మి,షిండే రాజేష్,కోకిల శ్రీరంగం,జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ ఆత్మహత్య చాలా బాధాకరం

**- సమయానికి వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేసినా అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి**

**- ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము**



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 04( నంది పత్రిక ) ములుగు పట్టణ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ ఆత్మహత్యను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షుడు డాక్టర్ వీరమల్ల రాము విజ్ఞప్తి చేశారు. ములుగు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం, వారికి సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం వల్ల తమ కుటుంబాన్ని పోషించుకోలేని దీనస్థితిలో మహేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. ఈ విషయంలో కార్మిక చట్టాల ఆక్ట్ ప్రకారం సకాలంలో వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేసిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మహేశ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన ములుగు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు నిర్వహిస్తూ సకాలంలో జీతాలు అందుకోలేక తమ కుటుంబాలను పోషించుకోలేని దీనస్థితిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులు మరియు దినసరి కూలీల బాధలను, గాధలను ఇప్పటికైనా ప్రభుత్వం అర్థం చేసుకొని వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో పరిశుద్ధ కార్మికుల పక్షాన తమ సంస్థ న్యాయపోరాటాలకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు



**- నిత్యం చావు బతుకుల మధ్య కొట్లాడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి. బిజెపి మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య**

ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04( నంది పత్రిక): ములుగు జిల్లా మంగపేట మండలం నరసింహసాగర్ గ్రామంలో దాదాపు ఇరవై నిరుపేద కుటుంబాలు కొన్నేళ్లుగా శిధిలావస్థలో ఉన్న ఐబి కోటర్స్‌లోనే నివసిస్తూ నిత్యం చావు బతుకుల మధ్య కొట్లాడుతున్న హ ృదయ విదారక పరిస్థితి. కప్పు కూలిపోతుందేమో గోడలు పడిపోతాయేమో ఎప్పుడెప్పుడు ప్రాణాలు పోతాయో అన్న భయంతో రోజూ గడపడం తప్ప వీరికి వేరే మార్గం లేకుండా పోయింది ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోడలు మరింత కూలిపోతున్నాయి ఇళ్లలో ఉండలేక, బయటికి వెళ్లే వీలు లేక ఇరుక్కుపోయిన పరిస్థితుల్లో ఈ కుటుంబాలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. తమ పిల్లల ప్రాణాలు రక్షించుకోవాలా లేక వానలో బయట పడుకోవాలా? అన్న అసహాయ స్థితిలోరాత్రింబవళ్ళు గడుపుతున్నారు ఈ నిర్లక్ష్యాన్ని ఇక భరించలేమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే ప్రభుత్వం ముందుకు వచ్చి ఒక దారి చూపించకపోతే వారి ప్రాణాలకే ముప్పు తప్పదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ కుటుంబాలకు తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి, శిధిలమైన ఇళ్లను నిర్వీర్యం చేసి ప్రాణహాని జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి మంగపేట ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు బలవుతున్నా కాంగ్రెస్ నాయకులు కనీసం ఒక్క చూపు కూడా ఈ పేద కుటుంబాలవైపు తిప్పకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇంకా ఆలస్యం చేస్తే రేపు జరిగే ప్రతి ప్రాణనష్టం పాలకుల నిర్లక్ష్యానికే సాక్ష్యం అవుతుంది అని ఆయన హెచ్చరించారు



## చదువుతోనే సమాజంలో విలువ

**- విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి**

**- ములుగు రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 04( నంది పత్రిక ) చదువుతోనే సమాజంలో విలువ ఉంటుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లైబ్రరీ నిర్వహణ కోసం జనని ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజా బుధవారం వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందించేందుకు జనని ఫౌండేషన్ అధినేత రాజా ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువుకొని లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత చదువులు చదువుకొని కన్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులను బాదం ప్రవీణ్ కోరారు.

## మంగపేట , ఏటూరునాగారం మండలాలలో మీసేవ సెంటర్ల తనిఖీలు



**- నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు : మంగపేట తహశీల్దార్ రవీందర్**

**- అతి త్వరలో ఏటూరునాగారం లో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు : ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.**

**- ములుగు జిల్లాలో వరుస తనిఖీలు**

**కొనసాగుతాయి**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 04( నంది పత్రిక ) మంగపేట మండలం లోని పలు మీసేవ కేంద్రాలను తహశీల్దార్ రవీందర్ , ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ఈ ఎస్ డి గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. నిరీ?త రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్ , భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో మరియు తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. ఏటూర్ నాగారం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ల ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కల్వకుంట్ల కవితకు పద్మా దేవేందర్ రెడ్డి తీవ్ర హెచ్చరిక




ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర?యాన్ని తాను పూర్తిగా స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగడుతుంటే... ఆయన సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కారంటూ కవిత ఆరోపించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. హరీశ్‌రావుపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. గతంలో కవిత నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కూడా పార్టీలోని ముఖ్య నేతలకు సమాచారం ఇవ్వలేదని పద్మా దేవేందర్‌రెడ్డి గుర్తుచేశారు. ఆమె ప్రవర్తన మొదటి నుంచి పార్టీకి నష్టం కలిగించేలా ఉందని విమర్శించారు. కేసీఆర్ కుమార్తెగా పార్టీలో లభించిన గౌరవాన్ని కవిత నిలుపుకోలేకపోయారని అన్నారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారని ఎద్దేవా చేశారు. ఆమె చర్యలు స్వయంక ృతాపరాధమేనని పేర్కొన్నారు.

# వాణిజ్య పంటలతో గిరిజనులకు ఆదాయం

ఏజెన్సీ ప్రాంతాల్లో వాణిజ్య పంటల సాగు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి, అలాగే గిరిజన రైతుల జీవన ప్రమాణాల పెంపునకు కీలకపాత్ర పోషించనుంది. ప్రధానంగా అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, పాడేరు, పార్వతీపురం వంటి ప్రాంతాల్లో రబ్బర్, జీడిపప్పు, కాఫీ, పసుపు, మిరియాలు వంటి పంటల సాగుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పంటలు వర్షాధారం, కొండ ప్రాంత వాతావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు, తక్కువ వ్యయంతో గిరిజనులకు దీర్ఘకాలిక ఆదాయం అందిస్తాయి. పంటల విలువ ఆధారిత ప్రాసెసింగ్, బ్రాండింగ్, ఎగుమతుల ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించి, స్థిరమైన ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయి. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో వాణిజ్య పంటల సాగు అవకాశాలపై మరింత దృష్టి పెట్టింది. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల ఆదాయ మార్గాలను గణనీయంగా విస్తృతపరిచే అవకాశం ఉన్న వాణిజ్య పంటల సాగు, అవకాశాలు, సవాళ్లను ఓసారి పరిశీలిద్దాం. పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ సాగు ప్రస్తుతం 2,68,407 ఎకరాల్లో సాగవుతున్నా, అందులో 2,10,395 ఎకరాలు మాత్రమే ఉత్పత్తి ఇస్తున్నాయి. రాష్ట్రంలో వార్షిక ఉత్పత్తి సుమారు 25,000 మెట్రిక్ టన్నులు ఉన్నా, ఎకరాకు సగటు దిగుబడి 120 కిలోలే. ఇది జాతీయ సగటు 480 కిలోల కంటే నాలుగు రెట్లు తక్కువ. ప్రభుత్వం 2023%--%26 మధ్యలో 32,815 ఎకరాలను పునరుద్ధరించే లక్ష్యంతోపాటు, 2026%--%31 మధ్య మరో లక్ష ఎకరాలకు విస్తరించాలనే ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం కాఫీ ఉత్పత్తిలో 60శాతం 'డ్రై చెర్రీ' రూపంలోనే అమ్మటం కూడా పెద్ద సమస్యగా ఉంది. దీని వల్ల రైతులకు సరైన ధర లేక ఆదాయం కోల్పోతున్నారు. దీన్ని అధిగమించడానికి 10,000 చిన్న పల్పర్లు, 30 కమ్యూనిటీ ఎకో పల్పర్లు, 50 సోలార్ హైబ్రిడ్ డ్రైయర్లు, కాంక్రీట్ డ్రైయింగ్ యార్డులు, కాఫీ క్యూయరింగ్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో రబ్బర్ సాగు ప్రస్తుతం కేవలం వెయ్యి హెక్టార్లలో మాత్రమే సాగవుతుండగా, 30 వేల హెక్టార్లకు పైగా అనువైన భూమి వాడుకలో లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సగటు దిగుబడి హెక్టారుకు 1,000 కిలోలు ఉంది. ఇది జాతీయ సగటు 1,400%--%1,500 కిలోలు కంటే తక్కువ. కాబట్టి శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక సహాయం చాలా అవసరం ఉంది. ప్రారంభ సంవత్సరాల్లో పైనాపిల్, అల్లం, అరటి, పసుపు వంటి పంటలతో అంతర సాగు చేసి రైతుల ఆదాయం పెంచవచ్చు. ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో నాట్లు, 5 ఏళ్లపాటు నిర్వహణ గ్రాంట్, రబ్బర్ బోర్డు అనుసంధానం వంటి విధానాలను అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉంది. గిరిజన ప్రాంతాల్లో జీడిపప్పు 60 వేల హెక్టార్లలో సాగవుతోంది. దేశీయ, ఎగుమతి డిమాండ్ అధికంగా ఉండడంతో, రాష్ట్రంలో సాగు పెంచితే దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్ర సగటు దిగుబడి హెక్టారుకు 650 కిలోలు. వియత్నాం ఉత్పత్తి (1,200 కిలోలు) కంటే తక్కువ. నాలుగేళ్లలో సారవంతమైన నాట్లు, నీటిపారుదల వసతులు అందించి దిగుబడి రెండింతలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆదివాసీ ప్రాంతాల్లో పసుపు పంట 21,987 ఎకరాల్లో సాగవుతున్నది. ప్రస్తుతం ఎకరాకు 1%--%1.2 టన్నుల దిగుబడి వస్తుండగా, జాతీయ సగటు 1.4 టన్నులు. దిగుబడి పెంపునకు రోమా, ప్రగతి వంటి అధిక దిగుబడి రకాల విత్తనాలు, వ్యాధి%--%కీటక రహిత నాట్లు, శాస్త్రీయ సాగు పద్ధతులు, జీవ ఎరువుల వాడకం కీలకం. ఏజెన్సీ ప్రాంతంలో పసుపు ప్రాథమిక ప్రాసెసింగ్‌లో పెద్ద లోటు ఉంది. క్లస్టర్ స్థాయి మౌలిక వసతుల కొరత, యాంత్రీకరణ లోపం, నిల్వ సదుపాయాల కొరత, మార్కెట్ అనుసంధానం లేకపోవడం వల్ల రైతులు తగిన ధర పొందడం లేదు. ఈ సమస్యలను అధిగమించడానికి మినీ ప్రాసెసింగ్ యూనిట్లు, పాలిషర్లు, బాయిలర్లు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక మద్దతు, సబ్సిడీలు, బలమైన మార్కెట్ చానెల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మిరియాల సాగు 1,68,000 ఎకరాల్లో జరుగుతున్నది. ప్రస్తుత దిగుబడి ఎకరాకు 150 కిలోలు, ఇంచుమించు జాతీయ సగటు 160



కిలోలకు దగ్గరగా ఉంది. అయితే క్లస్టర్ స్థాయిలో లాడర్లు, సోలార్ డ్రైయర్లు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, త్రెషర్లు వంటి పరికరాల కొరత, పచ్చి దశలోనే కోత కారణంగా నాణ్యత తగ్గడం, గ్రేడింగ్ ప్రమాణాలు పాటించకపోవడం, నిల్వ, మార్కెటింగ్ లోటు వంటి సమస్యలు ఉన్నాయి. ఈ లోటును భర్తీ చేయడానికి మినీ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆధునిక పరికరాలు, శిక్షణా కార్యక్రమాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు, మార్కెట్ అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ వాణిజ్య పంటల సాగుతో పాటు చెర్రీ, మామిడి, పనస, కుంకుమ వంటి పంటలను గిరిజన రైతులు సాగు చేస్తున్నారు. 2024%--%25లో 10,818 ఎకరాల్లో వికల్ప పంటల సాగు సైతం ప్రోత్సహించగా,

రూ.6 కోట్లతో ట్రైబల్ మల్టీపర్పస్ మార్కెటింగ్ సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. గిరిజన కో%--%ఆపరేటివ్ కార్పొరేషన్ (జీసీసీ) ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా విక్రయించే చర్యలతో గిరిజన రైతు కుటుంబాలకు రూ.50,000 నుంచి రూ.1,00,000 వరకు అదనపు ఆదాయం సాధించే దిశగా ప్రణాళికలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. వాణిజ్య పంటల సాగుతో గిరిజన ప్రాంతాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థితిని గణనీయంగా మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ పంటల విస్తరణకు ప్రత్యేక ప్రణాళికలు, సబ్సిడీలు, మౌలిక వసతులు, మార్కెట్ అనుసంధానం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

## ఆర్‌అండ్‌బీ ఈఎన్సీగా మోహన్ నాయక్



రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ)గా జే.మోహన్ నాయక్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మోహన్‌నాయక్ ప్రస్తుతం శాఖలో రహదారుల విభాగం చీఫ్ ఇంజినీర్(సీఈ)తో పాటు, రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఆయనకు పదోన్నతి కల్పించడంతో పాటు ఈఎన్సీగా నియమించింది. అయితే ఆర్ అండ్ బీలో సర్వీస్ రూల్స్ అంశం తేలకపోవడంతో శాఖలోని అన్ని స్థాయిలు ఇంఛార్జి పోస్టులతోనే కొనసాగుతున్నాయి. ఈ కారణంగానే మోహన్ నాయక్‌ను కూడా ఇంఛార్జి 'ఇంజినీర్ ఇన్ చీఫ్'గానే ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. శాఖలో ప్రస్తుతం ఇంఛార్జి ఈఎన్సీగా జయభారతి కొనసాగుతుండగా మోహన్‌నాయక్ కూడా ఈఎన్సీగా రావడంతో ఒకటి, రెండ్రోజుల్లో వీరిద్దరికీ శాఖలు ఖరారు కానున్నాయి.

## లైంగికదాడి కేసుల్లో నిందితులకు భారీ శిక్షలు



బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన వారికి తెలంగాణలోని పలు కోర్టులు భారీశిక్షలను విధించాయి. వేర్వేరు కోర్టుల్లో నలుగురికి 20 ఏళ్లకు పైగా శిక్షలు వేశాయి. నల్లగొండ జిల్లా చండూరు మండలానికి చెందిన తిప్పర్తి యాదయ్య 2016లో ఓ బాలిక ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి మారణాయుధాలతో బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన చండూరు పోలీసులు సరైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో నిరూపించారు. దీంతో యాదయ్యకు 20 ఏళ్ల జైలు, ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన నేరం కింద ఏడాది జైలు, ఆమెపై నేరపూరితమైన బెదిరింపులకు పాల్పడిందుకు మరో ఏడాది జైలు శిక్ష విధిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నల్లగొండ జిల్లా అదనపు జడ్జి ఎన్. రోజారమణి తీర్పు ప్రకటించారు. నిందితుడికి రూ.35 వేల జరిమానాతో పాటు, బాధితురాలి బాధకు పరిహారంగా రూ.10లక్షలు చెల్లించాలని ఆదేశించారు.

**మరో కేసులో నిందితుడికి 20ఏళ్ల జైలుశిక్ష** నల్లగొండ జిల్లా దేవరకొండ ఓ గ్రామానికి చెందిన బాలికపై 2018లో ఎం.భాస్కరాచారి అనే లారీక్లీనర్ మద్యం మత్తులో లైంగికదాడి చేశాడు. నిందితుడిపై పోక్సో చట్టం కింద నేరం నిరూపితమవడంతో 20ఏళ్ల కఠిన జైలు శిక్ష, 25వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెల్లడించారు. బాధితురాలికి 10లక్షలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

**పెద్దపల్లిలో నిందితుడికి యావజ్జీవం** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓ గ్రామంలో ఇంటి సమీపంలో ఆడుకుంటున్న బాలికపై శీలారపు రమేష్ వ్యక్తి అతడి ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడి పరారయ్యాడు. నిందితుడిపె పోలీసులు పోక్సో కేసు పెట్టారు. పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జడ్జి కె.సునీత ముద్దాయికి జీవితకాలం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.21వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. బాధితురాలికి 5 లక్షలు పరిహారంగా చెల్లించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సిఫారసు చేశారు.

# హైదరాబాద్ ఐఐటీకి 7వ స్థానం!

**అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో సత్తా..**
**'ఓవరాల్'లో 12వ ర్యాంకు**
**రాష్ట్ర ప్రభుత్వ వర్సిటీల జాబితాలో ఓయూకు ఏడో స్థానం.. 'ఓవరాల్' 53**
**ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్స్ వెల్లడి**




దేశంలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల జాబితాలో హైదరాబాద్ ఐఐటీ 7వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. అలాగే ఓవరాల్ కేటగిరీలోనూ 12వ ర్యాంకు సాధించింది. అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల జాబితాలో వరుసగా పదోసారి.. ఓవరాల్ కేటగిరీలో వరుసగా ఏడోసారి ఐఐటీ మద్రాస్ అగ్రస్థానాన్ని దక్కించుకుంది. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ఆధారంగా రూపొందించిన వివిధ రంగాల్లోని అత్యున్నత విద్యాసంస్థలతో కూడిన నివేదికను 'ఇండియా ర్యాంకింగ్స్ 2025' పేరిట కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ గురువారం విడుదల చేశారు. ఓవరాల్ కేటగిరీలో దేశంలోని టాప్ 100 విద్యాసంస్థల్లో 24 రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు, 22 ప్రైవేటు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, 19 ఐఐటీలు, ఐఐఎస్సీలు, 9 ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, 8 నిట్ సంస్థలు, 5 వైద్య సంస్థలున్నాయి. అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నిట్ వరంగల్ 28, కేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 35, ఐఐఐటీ హైదరాబాద్ 38, ఐఐటీ తిరుపతి 57వ స్థానంలో నిలిచింది. ఓవరాల్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాల నుంచి హెచ్‌సీయూ 26, ఆంధ్రా యూనివర్సిటీ 41, కేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 46, ఉస్మానియా యూనివర్సిటీ 53, నిట్ వరంగల్ 63, ఐఐఐటీ హైదరాబాద్ 89వ స్థానాల్లో నిలిచాయి.

**రాష్ట్ర ప్రభుత్వ వర్సిటీల విభాగంలో..** రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో జాదవ్‌పూర్ యూనివర్సిటీ (కోల్‌కతా) మొదటి స్థానంలో నిలవగా, ఆంౄర?ధా విశ్వవిద్యాలయం(విశాఖపట్నం) 4, ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) 7వ స్థానంలో ఉంది. విశ్వవిద్యాలయాల విభాగంలో ఐఐఎస్సీ బెంగళూరు తొలి స్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలకు చెందిన హెచ్‌సీయూ 18, ఆంౄర?ధా యూనివర్సిటీ 23, కేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 26, ఉస్మానియా యూనివర్సిటీ 30, జేఎన్‌టీయూ (హైదరాబాద్) 81వ స్థానంలో నిలిచాయి. ఇక న్యాయ విద్య విభాగంలో నల్సార్ యూనివర్సిటీ 3, ఫార్మసీలో నైపర్ (హైదరాబాద్) 5, వ్యవసాయ విద్యలో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24, వైద్య విద్యలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ 48వ ర్యాంకు సాధించింది. మేనేజ్‌మెంట్ విద్యలో ఐఐఎం అహ్మదాబాద్, వైద్య విద్యలో ఎయిమ్స్ ఢిల్లీ, న్యాయవిద్యలో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ అగ్రస్థానంలో నిలిచాయి.

## బడికి తప్పతాగి వచ్చి..
## క్లాసులో నిద్రపోయిన టీచర్ సస్పెండ్

**ఆసిఫాబాద్ జిల్లాలో ఉపాధ్యాయుడి నిర్వాకం**
**మద్యం సేవించి పాఠశాలకు వచ్చిన ఎస్జీటీ**
**క్లాస్ రూంలోనే నిద్రపోయిన టీచర్ విలాస్**
**గ్రామస్థుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఘటన**
**విచారణ జరిపి సస్పెండ్ చేసిన అధికారులు**




విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఓ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో పాఠశాలకు వచ్చి, తరగతి గదిలోనే నిద్రపోయిన ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వెలుగుచూసింది. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన ఆ టీచర్‌ను అధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు.జిల్లాలోని జైనూర్ మండలం సుకుత్ పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో (ఏహెచ్ఎస్) ఎస్జీటీగా జే. విలాస్ పనిచేస్తున్నారు. అయితే, ఆయన ఇటీవల మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యారు. మద్యం మత్తులో తరగతి గదిలోనే నిద్రలోకి జారుకున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల నుంచి అందిన ఫిర్యాదుపై అధికారులు వెంటనే స్పందించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) ఆదేశాలు జారీ చేశారు. విచారణలో ఉపాధ్యాయుడు విలాస్ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలడంతో, ఆయన్ను తక్షణమే సస్పెండ్ చేస్తూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతాయుతమైన వృత్తిలో ఉండి ఇలా ప్రవర్తించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలు

**పీపీపీ పద్ధతిలో ఏర్పాటు**
**అపోలో టైర్స్ పెట్టుబడి ప్రతిపాదనకు ఆమోదం**
**మడకశిరలో 1,197 కోట్లతో హెచ్‌ఎఫ్‌సీఎల్**
**'కడప'లో 160 మెగావాట్ల సోలార్, విండ్ ప్రాజెక్టులు**
**క్యాబినెట్ నిర్ణయాలు**

రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించేలా మంత్రివర్గం కీలక నిర?యం తీసుకుంది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద తీసుకొచ్చిన యూనివర్సల్ హెల్త్ పాలసీకి క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర?యం తీసుకున్నారు. హైబ్రిడ్ విధానంలో అమలు చేసే యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందనున్నాయి. రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు దీనిద్వారా ప్రయోజనం పొందనున్నారు. ?మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా కల్పించేలా నూతన విధానాన్ని తీసుకొచ్చారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర?యాలను సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి సచివాలయంలో మీడియాకు వివరించారు.

**10 కొత్త వైద్య కళాశాలలకు ఆమోదం** పీపీపీ విధానంలో ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటుచేయనున్నారు. **క్యాబినెట్‌లో ఇతర నిర్ణయాలు** 2025 జనవరి 1 నుంచి రాజధానిలో భూమి కేటాయించిన విద్య, ఆరోగ్య సంరక్షణ సంస్థలకు అమ్మకం,లీజు ఒప్పందాలు అమలు చేసేటప్పుడు రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన స్టాంప్ డ్యూటీ చెల్లింపు నుంచి మినహాయింపు.రాష్ట్రంలో క్యాపిటల్ సిటీ ప్రాంతం మినహా అర్బన్ లోకల్ బాడీ సంస్థలు, ఉడాలు, సీఆర్‌డీఏ పరిధిలో అనధికారికంగా నిర్మించే భవనాలు, మంజూరైన ప్లాన్లను ఉల్లంఘించి, నిర్మించిన భవనాల నియంత్రణ, జరిమానాల విధింపు. మదర్ డెయిరీ ఫ్రూట్, వెజిటబుల్, ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌ల పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ సిఫారసులకు సమ్మతి.ప్రాజెక్టుల ప్రారంభంలో వేగం కోసం ఎస్ఐపీబీ సిఫారులకు ఆమోదం.అనంతపురంలోనిమడకశిరలో 1,197కోట్లతో హెచ్ఎఫసీఎల్ పెట్టే పెట్టుబడి ప్రతిపాదనకు సమ్మతి భోగాపురం ఎయిర్‌పోర్టులో ఫోర్‌స్టార్ అభివృద్ధికి ప్రోత్సాహకాలు. క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ సోలార్ ప్రాజెక్ట్‌ను నంద్యాలజిల్లా కోటపాడు నుంచి అవుకు గ్రామానికి మార్పు.కడపజిల్లా జమ్ములమడుగు, ముద్దనూరు మండలాల్లోని గ్రామాల్లో 100 మెగావాట్ల విండ్ కెపాసిటీ, కడప జిల్లా మైలవరం మండల గ్రామాల్లో 60 మెగావాట్ల సోలార్ విండ్ హైబ్రీడ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి హెక్సా ఎనర్జీ బీహెచ్ ఫైవ్ చేసిన అభ్యర్థనలకు ఆమోదం. బ్రైట్ ఫ్యూచర్ పవర్‌కు అనంతపురం జిల్లా రాయదుర్గం, బ్రహ్మసముద్రం, గుమ్మగట్ట, కానేకల్ మండల గ్రామాల్లో 349.80 మెగావాట్ల విండ్ పవర్ కెపాసిటీ కేటాయింపు సంబంధించి, అనంతపురం జిల్లాలో కుడైర్, ఉరవకొండ, వజ్రకరూర్ మండల గ్రామాల్లో సెరెంటికా రెన్యూవబుల్స్ ఇండియా24 ప్రైవేట్‌లిమిటెడ్‌కు 250 మెగావాట్ల విండ్ ప్రాజెక్ట్ కేటాయింపులకు, కర్నూలు జిల్లా తుగ్గిలి, పత్తికొండ, దేవనకొండ, పండికోన, ఆస్పరీ మండలాల్లో సెరెంటికా రెన్యూవబుల్ ఇండియా 25 ప్రైవేట్ లిమిటెడ్‌కు 300 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్ కేటాయింపుల ప్రతిపాదనకు ఆమోదం.కడప జిల్లా కొప్పోలులోని పంప్ స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 360 మెగావాట్ల నుంచి 2,400 మెగావాట్లకు పెంపు. మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ రూల్స్ 2025కు ఆమోదం. థర్డ్ పార్టీ ఆక్రమణలో ఉన్న వ్యక్తులకు (347 మందికి) అదనపు భూముల క్రమబద్ధీకరణ/ కేటాయింపుల కోసం రెవెన్యూశాఖ ప్రతిపాదనకు ఆమోదం.

## జీఎస్టీపై మోదీ సర్కార్ 'కుంభకర్ణ నిద్ర' వీడింది: ఖర్గే వ్యంగ్యాస్త్రాలు

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం 'కుంభకర? నిద్ర' వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన గురువారం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. "మోదీ ప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే పన్ను' అనే నినాదాన్ని 'ఒకే దేశం, 9 పన్నులు'గా మార్చేసింది. 0%, 5%, 12%, 18%, 28% స్లాబులతో పాటు 0.25%, 1.5%, 3%, 6% ప్రత్యేక రేట్లను ప్రవేశపెట్టి గందరగోళం సృష్టించింది" అని ఆయన విమర్శించారు. సరళమైన పన్నుల విధానంతో 'జీఎస్టీ 2.0'ను తాము 2019, 2024 మేనిఫెస్టోలలోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. "2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది. కానీ ఇవాళ అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జరిగాయని సంబరాలు చేసుకుంటోంది. సామాన్యుల నుంచి పన్నులు వసూలు చేయడం గొప్ప ఘనత అన్నట్లుగా వ్యవహరిస్తోంది" అని ఆయన దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం పాలు, పెరుగు, పిండి, ధాన్యాలతో పాటు వ్యవసాయ రంగానికి చెందిన 36 వస్తువులపై జీఎస్టీ విధించిందని, అందుకే తాము దీనిని 'గబ్బర్ సింగ్ ట్యాక్స్' అని పిలుస్తున్నామని ఖర్గే అన్నారు. వసూలవుతున్న మొత్తం జీఎస్టీలో 64 శాతం పేద, మధ్యతరగతి ప్రజల నుంచే వస్తోందని, కానీ కేవలం 3 శాతం మాత్రమే కుబేరుల నుంచి వస్తోందని ఆయన ఆరోపించారు. తాజాగా చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, 2024-25ను ఆధార సంవత్సరంగా తీసుకుని ఐదేళ్లపాటు పూర్తి పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు. అలాగే, సంక్లిష్టమైన జీఎస్టీ నిబంధనలను తొలగిస్తేనే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com